


www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 15 జనవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 300 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## దూబే-జైస్వాల్ రచ్చ రచ్చ..



# సంక్రాంతికి పల్లెటూరు

**పండుగ వేళ.. ఊరెళ్లిన పట్నంవాసులు**
**తెలుగు రాష్ట్రాల్లో పెద్ద పండుగ సందడి**
**కుటుంబమంతా కలిసి సంబురాలు**
**గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్లలోనూ ఉమ్మడిగా వేడుకలు జరుపుకొంటున్న వైనం**
**ఫాంహౌస్‌ల్లో సెలబ్రిటీల ప్రత్యేక వేడుకలు**
**హైదరాబాద్‌లో బోసిపోయిన రోడ్లు**
**రాష్ట్రం నలుమూలల నుంచి 6,261 ప్రత్యేక బస్సులు.. కొన్ని ఆంధ్రప్రదేశ్‌కు**
**పందెం నీదా నాదా?**
**కోస్తాంధ్ర జిల్లాల్లో కోడి పందేలు, గుండాటల జోరు**
**ఒక్క పశ్చిమలోనే 200 బరులు.. కోట్లలో పందేలు**
**పలు బరుల్లో రూ.25లక్షలుంటేనే లోపలికి**
**అక్కడే పేకాటలు.. ఏరులై పారిన మద్యం**
**నిర్వాహకుల నుంచి భారీ మొత్తంలో నేతల వసూళ్లు**
**గోదావరి, కృష్ణా జిల్లాల్లో తొలిరోజే వందల కోట్లు**
**తెలంగాణ నుంచి భారీగా తరలివచ్చిన ఔత్సాహికులు**



హైదరాబాద్ సిటీ, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): తెలుగువారి పెద్ద పండుగ.. సంక్రాంతి సంబరాలు జోరందుకున్నాయి. ఎంతసేపూ ఇల్లు.. ఆఫీసు.. అంటూ నాలుగు గోడల మధ్య బందీలైపోయి నగరజీవితానికి అలవాటుపడిపోయిన పట్నంవాసుల్లో చాలామంది.. అన్నదమ్ములు, బంధువులతో కలిసి పండుగ జరుపుకోవడానికి పల్లె బాట పట్టారు. నగరంలోనే ఉండిపోయిన గేటెడ్ కమ్యూనిటీ, అపార్ట్‌మెంట్‌వాసులూ ఈసారి ఉమ్మడిగా వేడుకలు జరుపుకోవడం ద్వారా పండుగ స్ఫూర్తిని చాటుతుండడం విశేషం. ముఖ్యంగా.. రాజధాని హైదరాబాద్‌లో ఆదివారం తెల్లవారుజామునుంచే వీధివీధినా.. ఇళ్లు, అపార్ట్‌మెంట్లముందు పెద్ద ఎత్తున భోగిమంటలు వేసి పిన్నాపెద్దా అందరూ కలిసి అక్కడ గుమిగూడి సరదాగా ముచ్చట్లు చెప్పుకోవడం కనిపించింది.

రంగవల్లులు

రాత్రుళ్లు మహిళలంతా కలిసి కబుర్లు చెప్పుకొంటూ.. వీధి గుమ్మాల్లో అందమైన రంగవల్లులను ఆవిష్కరిస్తున్నారు. ఆనవాయితీ ఉన్నవారు బొమ్మల కొలువులు తీర్చిదిద్దుతున్నారు. పిల్లలేమో అపార్ట్‌మెంట్లు, ఇళ్ల మేడలపైకెక్కి పతంగులు ఎగరేస్తూ రచ్చరచ్చ చేస్తున్నారు. మొత్తమ్మీద.. పండుగ ఉత్సాహం ఎల్లెడలా తొణికిసలాడుతోంది. సామాన్యుల సందడి ఇలా ఉంటే.. సెలబ్రిటీలు, వ్యాపారవేత్తలు, డబ్బున్నవారు ఇప్పటికే నగరశివార్లలోని తమ ఫామ్‌హౌజ్‌లకు చేరుకుని పల్లె వాతావరణాన్ని ఆస్వాదిస్తున్నారు. కుటుంబసభ్యులతోపాటు.. బంధువులను, తమకు కావాల్సినవారిని అక్కడికి పిలిపించుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేసి మరీ సంబురాలు చేస్తున్నారు. ఉదాహరణకు.. నగర శివార్లలోని తన ఫామ్‌హౌజ్‌లో స్నేహితులు, కుటుంబసభ్యులతో కలిసి గత కొన్నేళ్లుగా సంక్రాంతి వేడుకలు జరుపుకొంటున్న టాలీవుడ్ ప్రముఖుడు ఒకరు ఈసారి ఇంకాస్త భారీగా ఏర్పాట్లు చేశారు. అక్కడ అసలు సిసలు పల్లె వాతావరణాన్ని రీ%--%క్రియేట్ చేసి అక్కడికి వస్తున్న తన స్నేహితులు, బంధువులకు కొత్త అనుభూతి పంచుతున్నారు. చాలామంది వ్యాపారవేత్తలు కూడా ఇదే తరహాలో ఘనంగా పండగ చేసుకుంటున్నారు. అలాగే.. కరోనా వల్ల గత మూడేళ్లుగా ఒకచోట కలవని ఉమ్మడి కుటుంబాలు కూడా ఈసారి ఒకమాట ముందే అనుకుని కుటుంబాల

# వందరోజుల్లో అన్ని పథకాలు అమలు చేస్తాం : మంత్రి కోమటిరెడ్డి



ప్రభుత్వం వచ్చాక ప్రజాభవన్ ద్వారా ప్రజాపాలన నిర్వహిస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వంద రోజుల్లోనే అన్ని పథకాలను అమలు చేస్తామని పేర్కొన్నారు. పండుగ సందర్భంగా పేదింటి ఆడబిడ్డలు బస్సుల్లో ఫ్రీ సౌకర్యం ద్వారా సొంత గ్రామాలకు వెళ్లారని తెలిపారు. ఆర్టీసీ బస్సులలో 30లక్షల మంది మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్న ఘనత తమ ప్రభుత్వందేనన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, గ్యాస్ సిలిండర్లు సబ్సిడీకి చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామసభల్లోనే లబ్ధిదారుల ఎంపిక చేస్తామన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయడంతో పాటు ఇంకా అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. నల్లగొండ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు అన్నీ పూర్తి చేస్తున్నాం.. చేస్తామన్నారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీలో రూ.10కోట్ల హాస్టల్ నిర్మాణం, నల్లగొండ, ముషంపల్లి, కన్నేకల్ మీదుగా తిప్పర్తి వెళ్లేలా రూ.100 కోట్ల రోడ్డు పనులకు త్వరలోనే శంకుస్థాపన చేస్తామన్నారు. గుండ్లపల్లి నుంచి రేగట్ట వరకు 30 కోట్లతో డబుల్ రోడ్డు పనులు ప్రారంభం, ధర్వేశిపురం వయా దోరేపల్లి, పగిడిమర్రి వరకు రోడ్డు పనులు రూ.34కోట్లతో ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న 12 నియోజకవర్గాలను అందరూ ఆశ్చర్యపడే విధంగా అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టుపై ఎంక్వయిరీ వేయడం జరిగిందన్నారు. నల్లగొండలో డ్రైనేజీ, మిగిలిపోయిన రోడ్లు, ఇటీవల మున్సిపాలిటీలో విలీనం చేసిన చర్లపల్లి, మర్రిగూడెం, అర్జాల బావిలో అన్ని పనులు చేయిస్తామని వివరించారు.

# మల్లేశ్ హత్యపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలి : కేటీఆర్



బీఆర్ఎస్ కార్యకర్త మల్లేశ్ హత్యపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలోని పెద్దకొత్తపల్లి మండలం గంట్రావుపల్లిలో మల్లేశ్ కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా మల్లేశ్ కుటుంబానికి రూ.5లక్షల చెక్కును అందజేశారు. అనంతరం మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్త మల్లేశ్ హత్య సంఘటనపై కాల్ డాటా బయటపెట్టాలన్నారు. డీజీపీ, ఎస్పీ నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని కోరారు. హత్యా రాజకీయాలను ప్రోత్సహించరాదన్నారు. గత పది ఏళ్ల తమ పాలనలో ఏనాడు భౌతిక దాడులు, హత్యా రాజకీయాలకు చోటివ్వలేదన్నారు. మల్లేశ్ కుటుంబానికి పార్టీ అండదండలు ఎప్పుడూ ఉంటాయన్నారు. కేటీఆర్ వెంట మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, మహబూబ్‌నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యేలు బీరం హర్షవర్ధన్ రెడ్డి, గువ్వల బాలరాజ్, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఉన్నారు.

# విషాదం.. మాంజా దారం మెడకు చుట్టుకొని సైనికుడు మృతి..!

హైదరాబాద్‌లో విషాదకర ఘటనలు చోటు చేసుకున్నాయి. సంక్రాంతి పండుగ వేళ ఎగురవేస్తున్న పతంగులతో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. వేర్వురు ఘటనలో ఇద్దరు మృతి చెందడంతో పండుగ వేళ విషాదం అలుముకున్నది. పతంగులు ఎగురవేస్తూ భవనంపై కింద పడి యువకుడు తుదిశ్వాస విడిచారు. మాంజాదారం మెడకు చుట్టుకొని తీవ్ర గాయాలతో సైనికుడు ప్రాణాలను విడిచాడు

వివరాల్లోకి వెళితే.. విశాఖపట్నంకు చెందిన సైన్యంలో సేవలందిస్తున్న కోటేశ్వరరావు హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. విధులు ముగించుకొని ఆయన ఇంటికి వెళ్తున్న సమయంలో లంగర్‌హౌస్‌పై వద్ద మెడకు మాంజా చుట్టుకున్నది. దీంతో కోటేశ్వరరావుకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆయను ఆసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలకు గురైన ఆయన పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. అలాగే అల్వాల్‌లో యువకుడు భవనంపై నుంచి కిందపడ్డాడు.

మృతుడిని పేట్ బషీర్‌భాగ్ పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్న ఏఎస్ఐ తనయుడు ఆకాశ్‌గా గుర్తించారు. పతంగుల కారణంగా గత రెండురోజుల్లో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. పండుగ వేళ మృతుల కుటుంబాల్లో విషాదం అలుముకున్నది. చైనా మాంజాపై నిషేధం ఉన్న నిబంధనలకు విరుద్ధంగా పలువురు విక్రయిస్తున్నారు. పతంగులను ఎగురవేస్తూ ఇష్టారాజ్యంగా వదిలివేస్తుండడంతో మాంజాదారం ప్రమాదాలు జరుగుతున్నాయి. అలాగే, పక్షులు సైతం బలవుతున్నాయి.



# యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న డీజీపీ రవిగుప్తా

యాదాద్రి భువనగిరి : యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది. ఆదివారం సెలవు రోజు కావడంతో ఆలయ పరిసరాలన్ని భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు బారులు తీరారు. అలాగే లక్ష్మీ నరసింహస్వామి వారిని డీజీపీ రవిగుపా సతీసమేతంగా దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికి స్వామి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాగా, స్వామి వారి ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు 2గంటలు, ప్రత్యేక దర్శనానికి దర్శనానికి దాదాపు గంట సమయం పడుతుంది. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ప్రసాద విక్రయశాల, సత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండక్రింద విష్ణుపుష్కరణి,కారు పార్కింగ్,బస్ స్టాండ్ లో భక్తుల సందడి నెలకొంది.



# ప్రజల భాగస్వామ్యం లేనిదే అనుకున్న లక్ష్యం నెరవేరడం సాధ్యంకాదు: హరీశ్ రావు



సిద్దిపేట: ప్రజల భాగస్వామ్యం లేనిదే అనుకున్న లక్ష్యం నెరవేరడం సాధ్యం కాదని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ప్రజలను కాపాడుతున్న సఫాయి అన్నాలకు సలాం చెబుతున్నానని తెలిపారు. సిద్దిపేటకు ఇప్పటివరకు 22 అవార్డులు వచ్చాయని చెప్పారు. సిద్దిపేట మున్సిపాలిటీకి స్వచ్ఛసర్వేక్షన్‌లో దక్షిణ భారతదేశంలోనే క్లీన్‌సిటీ అవార్డు వచ్చిన సందర్భంగా మున్సిపల్ కార్మికులను హరీశ్ రావు సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ.. క్లీన్ సిటీ అవార్డు సిద్దిపేట ప్రజలకు అంకితమన్నారు. ఒకే మున్సిపాలిటీకి జాతీయస్థాయి అవార్డు వస్తే ప్రభుత్వం నుంచి అభినందనలు తెలుపని పరిస్థితి ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్నదని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలో ఎక్కడ అవార్డు వచ్చినా అభినందించే సంస్కృతి ఉండేదని వెల్లడించారు. ప్రజల ఆశీస్సులు తమకు ఉన్నాయని, ప్రజల వైపు నడుద్దామని తెలిపారు.

# పండుగ పూట విషాదం

**జిల్లాలో ఆటోను ఢీకొట్టిన కారు**
**అక్కడికక్కడే నలుగురి మృతి**
**పలువురికి తీవ్రగాయాలు**

మహబూబాబాద్, జనవరి 14 : మహబూబాబాద్ జిల్లాలో భోగి పండుగ నాడు విషాదం చోటు చేసుకుంది. ఆదివారం జిల్లాలోని కంబాలపల్లి శివారు అటవీశాఖ అర్బన్ పార్కు సమీపంలో గూడూరు వైపు వెళ్తున్న ఆటోను మహబూబాబాద్‌కు వస్తున్న కారు ఎదురుగా ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న డ్రైవర్ ఇస్లావత్ శ్రీను(35)తో పాటు ఆయన తల్లి పాప(60), కుమారుడు రిత్విక్(4), కుమార్తె రిత్విక(2) అక్కడికక్కడే మృతి చెందాడు. శ్రీను అత్త మాలోతు శాంతి, బావమరిది సర్దార్ తీవ్రంగా గాయపడ్డారు. వీరితో పాటు కారులో ప్రయాణిస్తున్న ఐదుగురికి స్వల్పంగా గాయాలయ్యాయి.



# దూబే-జైస్వాల్ రచ్చ రచ్చ.. 173 టార్గెట్ 15 ఓవర్లకే ఉఫ్.. సిరీస్ భారత్ కైవసం

ఛేదించాల్సింది 173 పరుగుల లక్ష్యం. తొలి ఓవర్లోనే రోహిత్ శర్మ డకౌట్. ఆరో ఓవర్లో కోహ్లీ కూడా పెవిలియన్ చేరాడు. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లో అంతర్జాతీయ స్థాయిలో ఇప్పుడే బుడిబుడి అడుగులు వేస్తున్న యశస్వి జైస్వాల్ (34 బంతుల్లో 68, 5 ఫోర్లు, 6 సిక్సర్లు), శివమ్ దూబే (31 బంతుల్లో 63 నాటౌట్, 5 ఫోర్లు, 4 సిక్సర్లు) అఫ్గాన్ బౌలర్లను ఆటాడుకున్నారు. బంతి దొరికితే సిక్సర్ లేదంటే ఫోర్ అన్నంతగా సాగింది ఈ ఇద్దరి విధ్వంసం. ఎడమ చేతి వాటం బ్యాటర్లు అయిన ఈ ఇద్దరి వీరవిహారంతో అఫ్గాన్.. భారత్ ఎదుట నిర్దేశించిన 173 పరుగుల లక్ష్యం (15.4 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించారు) ఏ మూలకూ సరిపోలేదు. మరో 4.2 ఓవర్లు మిగిలుండగానే ఆరు వికెట్ల తేడాతో భారత్ విజయాన్ని అందుకుంది. ఈ గెలుపుతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 2-0తో మరో మ్యాచ్ మిగిలుండగానే సిరీస్‌ను సొంతం చేసుకుంది.

ముందు కోహ్లీతో..

ఇండోర్ వేదికగా ముగిసిన మ్యాచ్‌లో అఫ్గాన్ జట్టు ఆనందించిన క్షణాలు రోహిత్, కోహ్లీ ఔటయ్యినప్పుడే. బహుశా ఆ ఇద్దరూ ఉన్నా ఇంత ధాటిగా ఆడలేరేమో అని కచ్చితంగా అనుకుని ఉంటారు ఆ దేశ అభిమానులు. భారీ ఛేదనలో తొలి బంతినే బౌండరీగా మలిచిన జైస్వాల్.. తాను పనిపూర్తిచేసేదాకా ఇక్కడ్నుంచి కదిలేది లేదని అఫ్గాన్ ప్లేయర్లకు హెచ్చరికలు జారీ చేశాడు. రోహిత్ మరోసారి నిరాశపరిచినా విరాట్ కోహ్లీ (16 బంతుల్లో 29, 5 ఫోర్లు) అండతో జైస్వాల్ రెచ్చిపోయారు. ఈ ఇద్దరూ 28 బంతుల్లోనే 57 పరుగులు జోడించారు. ముజీబ్ వేసిన రెండో ఓవర్లో కోహ్లీ రెండు ఫోర్లు కొట్టాడు. తర్వాత ఫరూఖీ వేసిన మూడో ఓవర్లో జైస్వాల్ రెండు భారీ సిక్సర్లు బాదాడు. ఈ ఓవర్లో జైస్వాల్ ఇచ్చిన క్యాచ్‌ను ఫరూఖీ జారవిడిచాడు. ముజీబ్ వేసిన ఐదో ఓవర్లో తొలి బంతికి కోహ్లీ ఫోర్ కొట్టగా ఇదే ఓవర్లో జైస్వాల్.. హ్యాట్రిక్ ఫోర్లు బాదాడు. ఐదు ఓవర్లకే భారత్ స్కోరు 58-1గా ఉంది. అయితే నవీన్ ఉల్ హక్ వేసిన ఆరో ఓవర్లో రెండో బంతికి బౌండరీ కొట్టిన కోహ్లీ.. మూడో బంతికి ఔట్ చేశాడు.

తర్వాత దూబేతో..

కోహ్లీ నిష్క్రమణ తర్వాత క్రీజులోకి వచ్చిన దూబేతో జైస్వాల్ కలవడంతో అగ్నికి వాయువు తోడైనట్టైంది. ఈ ఇద్దరూ అఫ్గాన్ బౌలర్లకు ఇండోర్‌లో చుక్కలు చూపించారు. నబీ వేసిన 8వ ఓవర్లో సిక్సర్ కొట్టిన జైస్వాల్.. అతడే వేసిన పదో ఓవర్లో తొలి బంతికి సింగిల్ తీసి 27 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఇదే ఓవర్లో దూబే.. హ్యాట్రిక్ సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. పది ఓవర్లకే భారత్ స్కోరు 115 పరుగులు దాటింది. నూర్ అహ్మద్ వేసిన 11వ ఓవర్లో 4, 6, 6తో జైస్వాల్.. భారత్‌ను లక్ష్యానికి దగ్గరచేశాడు. ఆ మరుసటి ఓవర్లోనే దూబే.. మూడు ఫోర్లు బాదాడు. దీంతో అతడి అర్ధ సెంచరీ కూడా పూర్తయింది. అంతేగాక 13 ఓవర్లకే టీమిండియా స్కోరు 150 దాటింది. ఆ క్రమంలో జైస్వాల్.. కరీమ్ జనత్ వేసిన 13వ ఓవర్లో రెండో బంతికి గుర్బాజ్ చేతికి చిక్కాడు. జైస్వాల్ ఔట్ అయ్యేటప్పటికీ భారత్ విజయానికి 19 పరుగుల దూరంలో నిలిచింది. జితేశ్ శర్మ డకౌట్ అయినా దూబే.. రింకూ సింగ్ (9 నాటౌట్) లు కలిసి భారత్‌కు ఘన విజయాన్ని అందించారు. ఈ సిరీస్‌లో మూడో మ్యాచ్ ఈనెల 17న బెంగళూరు వేదికగా జరగనుంది.

# మేడిగడ్డపై ఎందుకింత జాప్యం?..

## విచారణ పేరుతో కాలయాపన చేస్తున్న ప్రభుత్వం!
## పిల్లర్ పునరుద్ధరణ పనుల్లో నిర్లక్ష్యం
## క్రాప్ హాలిడేపై రైతుల ఆగ్రహం
## అన్నదాతకు కాళేశ్వరం ప్రాజెక్టుతోనే భరోసా
## పంటలకు నీళ్లివ్వలేని దుస్థితిలో ప్రభుత్వం



%వీవసఅస్త్రుఃఎఝ దీుతీత్తుస్త్రవ% ఎ జయశంకర్ భూపాలపల్లి, జనవరి 14 (నమస్తే తెలంగాణ): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బరాజ్ (లక్ష్మీ బరాజ్)లో కుంగిన పిల్లర్‌పై ప్రభుత్వం విచారణ పేరిట కాలయాపన చేస్తుందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం విచారణకు ఆదేశించిన డైనోసార్ ఏజెన్సీ ఇప్పటికీ ఇన్వెస్టిగేషన్ పనులను కొనసాగిస్తూనే ఉన్నది. ఏజెన్సీ రోజుల తరబడి విచారణ కావాలనే జాప్యం చేస్తుందా? లేక ప్రభుత్వ ఆదేశాల మేరకే కాలయాపన చేస్తున్నదా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

పరిస్థితి ఇలా ఉంటే యాసంగికి నీరెలా అని రైతులు ఆందోళన చెందుతున్నారు. మేడిగడ్డపై సర్కార్ తాత్సారంపై మండిపడుతున్నారు. గత ఏడాది అక్టోబర్ 21న మేడిగడ్డ బరాజ్ ఏడో బ్లాకు 20వ పిల్లర్ కుంగడంతో ఎల్‌అండ్‌టీ ప్రతినిధులు సందర్శించి పునరుద్ధరణ పనులు చేపడతామని వెల్లడించిన విషయం తెలిసిందే. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ బృందం, డ్యాం సేఫ్టీ రివ్యూ ప్యానల్ టీం సైతం సందర్శించి కుంగుబాటుపై నివేదిక ఇచ్చింది.

ఇటీవల మంత్రుల బృందం మేడిగడ్డ, అన్నారం బరాజ్‌లను సందర్శించి బరాజ్‌లను ఇన్వెస్టిగేషన్ చేయాలని ఆదేశించింది. మేడిగడ్డ, అన్నారం (సరస్వతీ బరాజ్) బరాజ్‌ల వద్ద పునాదుల పరిశీలన కోసం నిర్మాణ సంస్థలు వాహనాల రాకపోకలకు అనుగుణంగా రోడ్డు ఏర్పాటు చేయగా ఇన్వెస్టిగేషన్ బాధ్యతలను డైనోసార్, పార్సన్ అనే ఏజెన్సీలకు అప్పగించిన విషయం తెలిసిందే. డైనోసార్ ఏజెన్సీ ఇన్వెస్టిగేషన్ పనులను ఈ నెల 5న ప్రారంభించి ఇప్పటికీ కొనసాగిస్తూనే ఉన్నది. ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసిన అనంతరమే పునరుద్ధరణ పనులు ప్రారంభం కానున్నాయి.

సా..గుతున్న పరీక్షలు..
డైనోసార్ కంపెనీ ప్రతినిధులు ఇన్వెస్టిగేషన్‌లో భాగంగా ఎలక్ట్రిసిటీ రెసిస్టెంట్ టెస్ట్ (ఈఆర్‌టీ)తోపాటు ఇతర పరీక్షలు కొనసాగిస్తూనే ఉన్నారు. విచారణ త్వరగా పూర్తయితే 19, 20, 21వ పిల్లర్ల వద్ద కాఫర్ డ్యాం పనులను వేగవంతం చేసేందుకు నిర్మాణ సంస్థ సిద్ధంగా ఉన్నది. విచారణ నివేదిక ఆధారంగా ఈ మూడు పిల్లర్లను డైమండ్ కటింగ్‌తో తొలగించి మళ్లీ పనులు చేపట్టే అవకాశాలున్నా యి.
అయితే ఇన్వెస్టిగేషన్ పనుల్లో జాప్యం జరుగుతుండటంతోపాటు ఇటీవల విజిలెన్స్ అధికారులు మూడు రోజులపాటు రికార్డుల తనిఖీ నిర్వహించడంతో ఇన్వెస్టిగేషన్ పనుల్లో మరింత జాప్యం నెలకొన్నది. బరాజ్‌లపై విచారణ, మరమ్మతు పనులు ఏకకాలంలో జరిగితేనే ప్రాజెక్టుకు చికిత్స జరిగినట్టు ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు. మరోవైపు అన్నారం బరాజ్‌లోని 28, 38 ఔట్‌లెట్ల వద్ద ఏర్పడిన చిన్న చిన్న సీపేజ్‌లకు ట్రీట్‌మెంట్ ప్రారంభమైంది.
నిర్మాణ సంస్థ ఆప్కాన్స్ సీపేజ్‌లకు ప్రత్యేక కెమికల్‌తో గ్రౌటింగ్ పనులు ప్రారంభించింది. 15 రోజుల్లో పనులు పూర్తి చేసి అన్నారం బరాజ్‌ను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురానున్నారు. ఇదిలావుండగా కాళేశ్వరం ప్రాజెక్టు విలువ ఇప్పుడు తెలిసి వస్తుందని, యాసంగికి నీరు ఇచ్చేందుకు ప్రభుత్వం తడుముకునే పరిస్థితి వచ్చిందని రైతులు పేర్కొంటున్నారు. అన్నదాతకు కాళేశ్వరం ప్రాజెక్టు పెద్ద దిక్కని వారు స్పష్టం చేస్తున్నారు.

# రాష్ట్రంలో కరెంటు కోతలకు ఖరారైన ముహూర్తం..

## హైదరాబాద్‌లో రోజూ 2 గంటలు విద్యుత్ బంద్!
## 2 గంటలు కోతలుండే అవకాశం
## స్వయంగా వెల్లడించిన టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎండీ
## కొద్దిసేపటికే ట్వీట్ డిలీట్ చేసి మరో ట్వీట్
## సోషల్ మీడియాలో షేర్ చేసిన నెటిజన్లు
## కాంగ్రెస్ రాకతోనే కోతలని సెటైర్ల వర్షం

హైదరాబాద్ జనవరి 14 :

జీహెచ్‌ఎంసీలోని కొన్ని ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయానికి చింతిస్తున్నాం. వచ్చే వేసవి, రబీ సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని వార్షిక నిర్వహణ పనులు జరుగుతున్నాయన్న విషయం అందరూ దృష్టిలో పెట్టుకోవాలి. అధిక డిమాండ్ దృష్ట్యా (రోజూ) రెండు గంటలపాటు కరెంటు కోతలు అవసరం పడవచ్చు.

మెయింటనెన్స్ అనేది నిరంతర ప్రక్రియ. ఇది ప్రతి రెండో శనివారం జరుగుతుంది. మొత్తం విద్యుత్తు సరఫరాపై ఇది ప్రభావం చూపదు. చలికాలంలోనే రాష్ట్రంలో కరెంటు కోతలకు ముహూర్తం ఖరారైపోయింది. రోజూ రెండుగంటలు కరెంటు కోతలు ఉండవచ్చని టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషార్రఫ్ అలీ ఫారూఖీ ఆదివారం స్వయంగా వెల్లడించారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో కరెంటు తరుచూ పోతున్నదని నెటిజన్లు సోషల్‌మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్‌లో ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఆయన కరెంటు కోతలపై చూచాయగా వెల్లడించారు. 'జీహెచ్‌ఎంసీలోని కొన్ని ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయానికి చింతిస్తున్నాం.

వచ్చే వేసవి, రబీ సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని వార్షిక నిర్వహణ పనులు జరుగుతున్నాయన్న విషయం అందరూ దృష్టిలో పెట్టుకోవాలి. అధిక డిమాండ్ దృష్ట్యా (రోజూ) రెండు గంటలపాటు కరెంటు కోతలు అవసరం పడవచ్చు' అని తెలిపారు. ఆ తర్వాత కొద్దిసేపటికే ఈ ట్వీట్‌ను డిలీట్ చేసి మరో ట్వీట్ చేశారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకంటే జీహెచ్‌ఎంసీలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం అధికంగా ఉండవచ్చు. మెయింటనెన్స్ పనిని బట్టి ఆయా ప్రాంతాల్లో 30 నిమిషాల నుంచి 2 గంటల వరకు ఉండే అవకాశం ఉన్నది అని వివరించారు.



'మెయింటనెన్స్ అనేది నిరంతర ప్రక్రియ. ఇది ప్రతి రెండో శనివారం జరుగుతుంది. మొత్తం విద్యుత్తు సరఫరాపై ఇది ప్రభావం చూపదు' అని వెల్లడించారు.

అప్పుడే కోతలా!
ముషార్రఫ్ ప్రకటనపై నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నెలరోజుల్లోనే తెలంగాణకు మళ్లీ కరెంటు కోతలు తీసుకొచ్చిందని ఎద్దేవా చేస్తున్నారు. నిషేధిత మెటాలిక్ కైట్ మాంజాలతో విద్యుదాఘాతాలు కలిగే అవకాశమున్నందున అంతరాయాలు అనివార్యమవుతున్నాయని ప్రకటించడంపై విమర్శలు వెల్లువెత్తాయి. గాలిపటాలతో గ్రేటర్‌లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని చెప్పటం హాస్యాస్పదంగా ఉన్నదన్న మండిపడుతున్నారు. ముషార్రఫ్ తన ట్వీట్‌లను తొలగించినప్పటికీ వాటి స్క్రీన్‌షాట్లను నెటిజన్లు భారీగా షేర్‌చేశారు. సికింద్రాబాద్ ప్రాంతంలోని కొన్ని కాలనీల్లో అర్ధరాత్రి కూడా చాలాసేపు కరెంటు తీసేస్తున్నారని, ఆ సమయంలో ఏం మెయింటనెన్స్ పనులు చేస్తున్నారని నిలదీస్తున్నారు. గత తొమ్మిదేండ్లలో మెయింటనెన్స్ చేయలేదా? అప్పుడు ఇలాగే కరెంటు కోతలు ఏర్పడలేదు కదా? అని ప్రశ్నిస్తున్నారు.

# సంక్రాంతికి పల్లెటూరు

రీ%--%యూనియన్లు ఏర్పాటు చేసుకుంటున్నారు. తెలుగురాష్ట్రాల్లోని నగరాలు, పట్నాల నుంచే కాదు.. ఆస్ట్రేలియా, అమెరికా తదితర దేశాల్లో స్థిరపడ్డ తెలుగువారిలో చాలా మంది ఈసారి పండగకి ఇక్కడికి.. ఇంటికి.. రావడం అసలు విశేషం. ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి కృష్ణా, ఉభయగోదావరి జిల్లాల్లోని కలిగిన కుటుంబాలు.. తమ ఇంటి ప్రాంగణంలోనే కోడి పందేలు, పేకాట వంటివి ఏర్పాటు చేయడం గమనార్హం.

అపార్ట్ మెంట్లలోనే ఆటాపాటా..

తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచీ ఉపాధి కోసం పొట్ట చేతపట్టుకుని హైదరాబాద్‌కు వచ్చిన లక్షలాది మంది.. సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లడంతో రాజధాని వీధులన్నీ ఎప్పట్లాగే శనివారం నుంచే బోసిపోయి కనిపించాయి. భోగిమంటల సందడి మాత్రం అపార్ట్‌మెంట్ల వద్ద ఎక్కువగా కనిపించింది. కొన్ని అపార్ట్‌మెంట్లలో అయితే ఈసారి ఊళ్లకు వెళ్లినవారు మినహా మిగతావారంతా సోమవారంనాడు కలిసి భోజనాలు చేయడానికి ప్రణాళికలు వేసుకున్నారు. "కొన్ని కారణాల వల్ల ఈసారి సొంతూరికి వెళ్లలేదు. అయినా ఆ లోటు తెలియకుండా మా అపార్ట్‌మెంట్‌వాసులందరం కలిసి ఇక్కడే పండుగ చేసుకుంటున్నాం. కోడిపందేలు లేవుగానీ.. చతుర్ముఖపారాయణానికి (పేకాట) ఏర్పాట్లు చేసుకున్నాం" అని తణుకుకు చెందిన నాగేశ్వరరావు నవ్వుతూ చెప్పారు. అలాగే.. కొన్ని ఈవెంట్ కంపెనీలు నగరశివార్లలోని ఫామ్‌హౌజ్‌లలో టికెటింగ్ ఈవెంట్‌గా సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తున్నాయి.

# పండుగ పూట విషాదం

గూడూరు మండలం చిన్న ఎల్లాపురం ఆమూ తండాకు చెందిన ఆటో డ్రైవర్ ఇస్లావత్ శ్రీను భార్య కొవిడ్‌తో గతంలో మృతిచెందగా, సొంతంగా ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గుంజేడు ప్రాంతంలో యానిమల్ ట్రాకర్‌గా పనిచేస్తున్నాడు. కాగా, శ్రీనివాస్ తల్లి, ఇద్దరు పిల్లలు, అత్త, బావమరిదిని తీసుకొని ఈ నెల 13న సొంత ఆటోలో నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ సమీపాన ఉన్న బుడియాబాపు గుడికి తనతోపాటు తన కుమారుడి తలనీలాలు ఇవ్వడానికి వెళ్లాడు. ఆదివారం తిరుగు ప్రయాణంలో మహబూబాబాద్ జిల్లా 365 జాతీయ రహదారిపై కంబాలపల్లి అర్బన్ పార్కు వద్ద ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు.

కాగా, కొత్తగూడ మండలం గుంజేడు ముసలమ్మగుడికి నలుగురు మిత్రులతో వెళ్లి తిరిగి వస్తున్న మహబూబాబాద్ మండలం మల్యాల పీహెచ్‌సీ డాక్టర్ బాదావత్ తిరుపతితో పాటు కురవి మండలానికి చెందిన గుగులోత్ ప్రవీణ్, మాలోత్ భరత్, మహేష్, వసంత్‌లు కూడా గాయపడ్డారు. కారు నడిపింది డాక్టర్ తిరుపతి అని పోలీసులు తెలిపారు. మృతదేహాలను మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించి మార్చురీలో భద్రపరిచారు. గాయపడిన వారిని ఏరియా ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం జాయిన్ చేశారు.

# గొర్రెల పంపిణీపై స్పష్టతనివ్వని ప్రభుత్వం..

## మా వాటా ఇచ్చేయాలంటున్న లబ్ధిదారులు
## 'గొర్రెల పంపిణీ' డీడీల వాపస్ కోసం పశు సంవర్ధకశాఖ ఆఫీసుకు గొల్ల, కుర్మల క్యూ
## పథకం అమలుపై ప్రభుత్వం నుంచి రాని స్పష్టత
## అయోమయంలో గొర్రెల పథకం లబ్ధిదారులు

గొర్రెల పంపిణీ పథకానికి సంబంధించి కొత్త ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఎలాంటి స్పష్టత రాకపోవడంతో లబ్ధిదారులు అయోమయానికి గురవుతున్నారు. పథకాన్ని రద్దు చేశారని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో.. గతంలో తాము కట్టిన వాటా డబ్బులు తిరిగిచ్చేయాలని గొల్ల, కుర్మ, యాదవులు పశుసంవర్ధక శాఖ కార్యాలయానికి క్యూ కడుతున్నారు. ఇప్పటికే 20 మంది వినతిపత్రాలు అందజేశారు. ఈ విషయాన్ని పశుసంవర్ధక శాఖ అధికారులు కలెక్టర్‌తోపాటు రాష్ట్ర శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎవరైతే డబ్బులు వాపస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారో వారికి సంక్రాంతి తర్వాత డబ్బులు తిరిగిచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

సగం మందికే అందిన గొర్రెలు
కేసీఆర్ ప్రభుత్వం సూచన మేరకు జిల్లాలో 2,974 మంది డీడీలు కట్టారు. మొత్తం 21 జీవాలుండే యూనిట్ విలువ రూ.1.75 లక్షలు ఉండగా.. సబ్సిడీ కింద ఒకో లబ్ధిదారు రూ.43,750 వాటా ధనం చెల్లించారు. డీడీలు కట్టిన వారిలో సీనియార్టీ ప్రకారం జాబితాను తయారు చేసిన పశుసంవర్ధక శాఖ అధికారులు.. జీవాల కోసం లబ్ధిదారులను ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు తీసుకెళ్లారు. ప్రాధాన్యతా క్రమంలో గొర్రెలు ఇచ్చేందుకు 2,974 మంది నుంచి వాటా ధనంగా డీడీలు తీసుకున్నారు. ఒక్కొక్కరి నుంచి రూ.43,750 చొప్పున రూ.13 కోట్ల వరకు స్వీకరించారు. 2023 జూన్ 9న దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించగా.. అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ వచ్చింది. దీంతో ఆ సమయానికి 1,267 మందికి మాత్రమే గొర్రెలు పంపిణీ చేశారు. ఇంకా జిల్లాలో 1,707 మందికి యూనిట్లు పంపిణీ చేయాల్సి ఉంది. ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరడంతో గొర్రెల పథకంపై సందిగ్ధత నెలకొన్నది. ఈ పథకంపై కొత్త ప్రభుత్వం ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడంతో డీడీలు కట్టి.. గొర్రెలు అందని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు.

యాదవులందరికీ న్యాయం చేయాలి
జిల్లాలో యాదవులందరికీ సమాన న్యాయం జరగాలి. ఇప్పటి వరకు కొంత మందికి మాత్రమే గొర్రెలు పంపిణీ చేశారు. మేమూ డీడీలు కట్టాం. మాకు కూడా గొర్రెలను పంపిణీ చేయాలి. లేదంటే డబ్బులు వాపస్ చేయాలి. -కూరాకుల ఓదేలు, లబ్ధిదారుడు,
శుక్రవారంపల్లి, ముత్తారం మండలం, పెద్దపల్లి జిల్లా

ఇబ్బంది పడకుండా చూస్తున్నం
రెండో విడత గొర్రెల పంపిణీకి డీడీలు కట్టిన చాలా మంది.. ఎన్నికల తర్వాత పశుసంవర్ధక శాఖ కార్యాలయానికి వచ్చి డబ్బులు అడుగుతున్నారు. విషయాన్ని కలెక్టర్, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. డబ్బులు వాపస్ కావాలని కోరుతున్న వారికి కలెక్టర్ అనుమతితో తిరిగిచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఇప్పటి వరకు 20 మంది వచ్చి డబ్బులు వాపస్ ఇవ్వాలని కోరారు. వారందరికీ సంక్రాంతి తర్వాత డబ్బులు తిరిగిస్తాం. ప్రభుత్వం గొర్రెల పంపిణీకి అనుమతిస్తే తిరిగి డీడీలు తీసుకుంటాం.
-రవీందర్‌రెడ్డి, ఏడీ, పశుసంవర్ధక శాఖ, పెద్దపల్లి జిల్లా

అందరికీ గొర్రెలను పంపిణీ చేయాలి
ఇప్పటికే జిల్లాలో మొదటి, రెండో విడతల్లో గొర్రెలను పంపిణీ చేశారు. నేను డీడీ తీసినా నాకు గొర్రెలు ఇవ్వలేదు. డీడీలు కట్టినా గొర్రెలు అందని వారందరికీ పంపిణీ చేయాలి. లేదా లబ్ధిదారుకు ఆ యూనిట్ కాస్టును చెల్లించాలి.
-బక్కతట్ల దేవేందర్, లబ్ధిదారుడు, మచ్చుపేట, ముత్తారం మండలం, పెద్దపల్లి జిల్లా



# భోగితో హెూటల్ ఐలయ్య-కొమురయ్య అన్నదమ్ములకు ఘనంగా సన్మానం

## సింగరేణి రిటైర్డ్ డ్రైవర్ బాబురావు,క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కలువల శ్రీనివాస్ ప్రసంగం

**మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,జనవరి14 (అక్షరం న్యూస్):**
మకర సంక్రాంతి- భోగి పండుగ పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణాపూర్ లోని సూపర్ బజార్ సెంటర్లో టీ స్టాల్ హెూటల్ వ్యాపారం చేసుకుంటున్నా బోయిని ఐలయ్య-బోయిని కొమరయ్య అనే చిరు వ్యాపారం చేసుకునే ఇద్దరు అన్నదమ్ములను ఆదివారం గంగాపుత్ర సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం బాబురావు అలాగే క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కలువల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆ ఇద్దరు అన్నదమ్ములను ఘనంగా సత్కరించారు.అయితే పట్టణంలోని సూపర్ బజార్ చౌరస్తాలోని కొమురయ్య హెూటల్ వద్ద ఆ రోజు చేపట్టిన ప్రత్యేక కార్యక్రమంలో ఆ ఇద్దరు అన్నదమ్ములకు శాలువాలు కప్పి అరటి పండ్లు చేతిలో పెట్టి సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని భోగి రోజున సన్మానం చేయడం జరిగింది.ఆ సందర్భంగా క్యాతనపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కలువల శ్రీనివాస్ మాట్లాడుతూ..గతంలో రామకృష్ణాపూర్ పట్టణంలోని మూతబడిన ఆర్కే ఒకటి గని, ఆర్కే రెండు గని అలాగే మూతపడిన ఎంకె 4 గనుల వద్ద ఆ ఇద్దరూ అన్నదమ్ములు టీ స్టాల్ హెూటల్ పెట్టి సింగరేణి కార్మికులకు రుచికరమైన స్ట్రాంగ్ టీ అందరికి ఇచ్చినట్లు గుర్తు చేశారు.ఇప్పటివరకు గత 45 సంవత్సరాలుగా టీ స్టాల్ వ్యాపారం చేసుకుంటూ ఆ ఇద్దరు అన్నదమ్ములు వ్యాపారం సాగిస్తున్నట్లు పేర్కొన్నారు.ముఖ్యంగా1986లో ఆర్కే ఒకటి మూతబడిన గని వద్ద ఆ ఇద్దరు అన్నదమ్ములు టీ స్టాల్ ప్రారంభించి ప్రస్తుతం సూపర్ బజార్ చౌరస్తాలో ఆ ఇద్దరు అన్నదమ్ములు టీ స్టాల్ హెూటల్స్ వేరువేరుగా నడుపుతున్నట్లు గుర్తు చేశారు.ఈ హెూటల్స్ పెట్టకముందు గతంలో ఒక హెూటల్ వద్ద ఆరు సంవత్సరాలు ఇద్దరు పని చేసినట్లు వివరించారు.అలాగే సింగరేణి ఉద్యోగులకు మంచి రుచికరమైన టీ తో పాటు కాఫీ అందించడంతో సింగరేణి కార్మిక వర్గం సోదరులతో పాటు పట్టణంలోని ప్రజలందరిలో కూడా ఒక సముచితమైన స్థానం సంపాదించుకున్నారని చెప్పడంలో అసలు సందేహం లేదు.అదేవిధంగా భూగర్భ గనిలోకి వెళ్లే కార్మికులు విధుల నిమిత్తం నిక్కర్ టీ షర్టు ధరించిన మాదిరిగానే ఆ ఇద్దరు అన్నదమ్ములు కూడా నెక్కరు టీ షర్టు ధరించి డ్రెస్ కోడ్ తో కనిపిస్తారు.అదేవిధంగా ఆ భూగర్భ గనులు మూతపడిన తర్వాత సూపర్ బజార్ చౌరస్తాలో కాంగ్రెస్ ఆఫీస్ ముందు అన్న కాబడిన ఐలయ్య ఒక హెూటల్ పెట్టుకున్నాడు.అలాగే తమ్ముడు కాబడిన కొమురయ్య ఇదే సూపర్ బజార్ చౌరస్తాలో ఆయన కూడా ఒక హెూటల్ పెట్టుకొని వేరువేరుగా టీ స్టాల్ వ్యాపారం సాగిస్తున్నారు.అంతేకాకుండా పట్టణంలోని పురవీధులు వ్యాపారస్తుల వద్దకు టీవీఎస్ షాంపూ మోటార్ సైకిల్ ద్వారా వెళ్లి కూడా ఆ ఇద్దరు అన్నదమ్ములు మంచి రుచికరమైన టీ ఇంకా కాఫీలను కూడా ఇప్పటికీ అందిస్తున్నారు.కాగా కొమరయ్య అందించే టీ ని మరవని సింగరేణి ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులు ఆయన టీ స్టాల్ హెూటల్కు వద్దకు వచ్చి ఇప్పటికీ పొద్దున సాయంత్రం టీ కాఫీ తాగి వెళ్లడం కనిపిస్తుంది.అన్నదమ్ముల సేవలను జ్ఞాపకం చేసుకుంటూ ఆరోజు ఆ ఇద్దరూ అన్నదమ్ములను సన్మానించినట్లు పేర్కొన్నారు.అనంతరం బాబురావు మాట్లాడుతూ.. కొమురయ్య ఐలయ్య అన్నదమ్ములతో ఆయనకు 45 ఏళ్ల నుంచి మంచిగా పరిచయాలు ఉన్నట్లు తాను సింగరేణిలో పనిచేసినప్పుడు ప్రతిరోజు వెళ్లి మూతబడిన ఆర్కే1 గని వద్ద ఆయన వాళ్ళ హెూటల్లో మూడుపూటలు టీ సేవించినట్లు ఆ మధురమైన మంచి అనుభూతులు ఎప్పటికీ మరువలేనిగా ఉన్నాయని వాళ్ల సేవలను కష్టపడి పని చేస్తున్న వాళ్ల యొక్క బాధ్యతను కొనియాడారు.ఆ కార్యక్రమంలో గంగాపుత్ర సంఘం రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షులు తోకల రాజయ్య, గ్యాస్ జక్కన వేణి శ్రీనివాస్, రిటైర్డ్ వార్డ్ భాయ్ మాతంగి రాజయ్య, ఎమ్మార్పీఎస్ పట్టణ నాయకులు మల్లేష్, ఎమ్మెల్యేగా పోటీ చేసిన డీఎస్పీ రాజు,నాయి బ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్,రిపోర్టర్ కోల శ్రీనివాస్,సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.






















# చెక్ పవర్ రద్దు చెల్లెదు... హైకోర్టు ఆదేశాలు జారీ

## పంతం నెగ్గించుకున్న కొత్తపల్లి సర్పంచ్ కుమ్మరి జగన్

**మెదక్ బ్యూరో / జనవరి14( అక్షర న్యూస్ ):**

జిల్లా కలెక్టర్ రాజేష్ కొత్తపల్లి సర్పంచ్ కుమ్మరి జగన్ చెప్పారు రద్దు చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులు... చెల్లవని హైకోర్టు న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసినట్లు సర్పంచ్ జగన్ ప్రెస్ మీట్ లో పేర్కొన్నారు. ఆదివారం ఏర్పాటు విలేకరుల సమావేశంలో కుమ్మరి జగన్ మాట్లాడుతూ ..నా యొక్క చెక్ పవర్ రద్దు చేస్తు జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఈ నెల 6న ఉత్తర్వులు జారీ చేయడం నా పై ఉపసర్పంచ్ బైండ్ల అంజలి, తన భర్త యగు సత్యనారాయణ నా ప్రతిష్టకు భంగం కలిగించి రాజకీయంగా దెబ్బతీయాలన్న దురుద్దేశం తో లేని పోని ఆరోపణలు చేస్తూ అధికారులను తప్పుదోవ పట్టించి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి చెక్ పవర్ రద్దు చేయించడాన్ని సవాలు చేస్తూ నేను హైకోర్టు న్యాయస్థాన్ని ఆశ్రయించగా నా విన్నపం స్వీకరించిన గౌరవ న్యాయస్థానం వెంటనే చెక్ పవర్ రద్దును నిలుపు దల చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారులకు ఆదేశిస్తూ కోర్టు ఉత్తర్వులలో అదేశాలిచ్చినట్లు పేర్కొన్నారు. పాపన్నపేట మండలంలో కొత్తపల్లి గ్రామపంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దానని కుమ్మరి జగన్ పేర్కొన్నారు. గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి పనులు చేపట్టి జిల్లాలో ఉత్తమ గ్రామపంచాయతీ, ఉత్తమ సర్పంచ్ గా జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా అవార్డ్ అందుకున్నాను నిధులు దుర్వినియోగం చేశానని చెప్పే ఉపసర్పంచ్ మరియు ఆమె భర్త తమ విధులను విస్మరించడం మూలంగా ఆమె ను ఉపసర్పంచ్ పదవి నుండి తొలగించాలని గ్రామ వార్డు సభ్యులు తీర్మానం చేయడం మూలంగానే ఆమెను అప్పటి కలెక్టర్ తొలగించడంతో గ్రామ వార్డు సభ్యుల తీర్మానం మేరకే మరో సభ్యులైన సోమశేఖర్ ను జాయింట్ చెక్ పవర్ బాధ్యతలను అప్పగించారు. అప్పటి నుండే గ్రామ పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ జాయింట్ చెక్ పవర్ ఉన్న సోమశేఖర్ తో డిజిటల్ సంతకం తోనే పనుల బిల్లుల చెల్లింపులు జరిగాయన్నారు. మళ్ళీ ఉపసర్పంచ్ అంజలి పేరున బాధ్యతలను పునరుద్ధరణ చేయాలని అధికారులు ఆదేశిస్తూ పంచాయతీ కార్యదర్శి కి ఉత్తర్వులు అందితే తిరిగి డిజిటల్ సంతకం మార్పు చేయవల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శి పై ఉంటుంది బాధ్యతలు తీసుకొనే బాధ్యత ఉప సర్పంచ్ అయిన అంజలి గారికి ఉంటుంది


[3302]
(SHOW CAUSE NOTICE BEFORE ADMISSION)
IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA
AT HYDERABAD
FRIDAY ,THE TWELFTH DAY OF JANUARY
TWO THOUSAND AND TWENTY FOUR
:PRESENT:
THE HONOURABLE SRI JUSTICE K. SARATH
WRIT PETITION NO: 1253 OF 2024

Between:
Kummari Jagannatham, S/o Anthaiah — Petitioner

AND

1. The State of Telangana,, Rep. by its Principal Secretary, Panchaythraj Wing Secretariat, Hyderabad.
2. The District Collector (Panchaythraj), Medak District at Medak
3. The District Panchayat Officer, Medak District at Medak
4. The Divisional Panchayat Officer, Medak District at Medak
5. The Gram Panchayat, Kothapally Represented by its Panchayat Secretary, Kothapally Village, Papannapet Mandal, Medak District
6. Baindla Anjali, W/o Baindla Satyarayana aged 45 years Occ. Upa Sarpanch Kothapally Gram panchayat Papannapet Mandal, Medak District

Respondents

WHEREAS the Petitioner above named through his Advocate Sri N MANOHAR presented this Petition under Article 226 of the Constitution of India praying that in the circumstances stated in the affidavit filed therewith, the High Court may be pleased to issue an appropriate writ order or direction more particularly one in the nature of Writ of Mandamus or any other appropriate order declaring impugned order dt.06/01/2024 as passed by the 2nd respondent in Proceeding No.1438/2023/A3-Pts thereby withdrawing the cheque power of the petitioner with immediate effect under Rule 42 (1) of G.O.Ms.No.30 PR and RD Department, dt.20/01/1995 for a period of three months, while authorizing the Mandal Panchayat Officer to draw all funds of the Gram Panchayat in place of Sarpanch, Gram Panchayat Kothapally, as illegal, arbitrary, without jurisdiction and without considering the explanation submitted by the petitioner dt 06/01/2024 besides violation of principles of natural justice and contrary to the provisions of Telangana Panchayat Raj Act 2018 and consequently to set aside the same;

AND WHEREAS the High Court upon perusing the petition and affidavit filed herein and upon hearing the arguments of Sri N MANOHAR, Advocate for the Petitioner, GP FOR PANCHAYAT RAJ, for Respondent Nos. 1 to 4, directed issue of notice to the Respondents herein to show cause as to why this WRIT PETITION should not be admitted.

You viz:
1. The Principal Secretary, Panchaythraj Wing Secretariat, State of Telangana,, Hyderabad.
2. The District Collector (Panchaythraj), Medak District at Medak



కానీ సర్పంచ్ పై ఉండదని తెలియచేస్తూ పంచాయతీ కార్యదర్శి తప్పిదాలను నాపై రుద్దుతూ రాజకీయంగా పరువు తీయాలని దురుద్దేశం తోనే నాపై తప్పుడు ఆరోపణలు చేస్తూ అధికారులను తప్పు దోవ పట్టించి చెక్ పవర్ రద్దు చేయించారు. ఉప సర్పంచ్ గారు సస్పెండ్ అయిన నుండి ప్రతి నెల జరిగే గ్రామ పంచాయితీ మీటింగ్ లకు కూడా రాకుండా నా పైన ఆరోపణలు చేయడం విడ్డురంగా ఉంది ఏదైనా ఉంటే ప్రజల మన్ననలు పొందడానికి గ్రామ అభివృద్ధి చేసి చూపించాలి తప్ప రాజకీయంగా ఎదురుకొలేక లేని పోని ఆరోపణలు చేయడం మంచిగా లేదన్నారు.

# రాష్ట్ర, జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు..

## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం/ తల్లాడ, జనవరి 14 (అక్షరం న్యూస్):

తెలంగాణ రాష్ట్ర ప్రజలతోపాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలందరికీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ సంక్రాంతి పర్వదినాన ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖ సంతోషాలు ఉండాలని, పాడిపంటలు అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా ఈ నూతన సంవత్సరములో ప్రతి ఒక్కరి జీవితాలు మెరుగుపడాలని, కుటుంబ సమేతంగా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. వ్యవసాయపరంగా రైతుల కళ్ళల్లో వెలుగులు ఉండాలని, పాడి పంటలతో ఈ ఏడాది కాలమంతా వ్యవసాయం అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ పేరుపేరునా ప్రత్యేక సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

# భక్తిశ్రద్ధలతో సూర్య యంత్ర స్థాపన

**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 14 (అక్షరం న్యూస్):**




భోగి పండుగను పురస్కరించుకొని కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో సూర్య యంత్ర స్థాపన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అమ్మవారికి శ్రీ చక్రార్చన, నవావరణ పూజ నిర్వహించి శాలివాహన కులస్తుల వీర బోనం ను సమర్పించారు. కుమ్మరులు ఆలయ ప్రవేశం చేసి శ్రీ వీరభద్ర స్వామికి, భద్రకాళీ దేవికి బోనములు సమర్పించడం ఆనవాయితీగా జరుగుతుంది. వీరశైవుల ఖడ్గ విన్యాసాలతో, శివశక్తుల పూనకాలతో వీరభద్ర స్వామికి వీర బోనం వైభవోపేతంగా సమర్పించారు. ఇందులో ఆలయ ఈవో కిషన్ రావు, ఎంపీడీవో భాస్కర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాజమల్లారెడ్డి, ఎంపీ ఓ నాగరాజు, అర్చకులు రాజయ్య, మొగిలిపాలెం రాంబాబు, శాలివాహన కులస్తులు పాల్గొన్నారు.


# కొత్తకొండ వీరన్న ను దర్శించుకున్న ఎంపీ బండి సంజయ్

## మంత్రి పొన్నం పై ఘాటు వ్యాఖ్యలు

హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 14 (అక్షరం న్యూస్):

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం భోగి పండుగ ను పురస్కరించుకొని కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా ఆలయంలోకి వచ్చిన ఆయనకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ భోగి పండుగ సందర్భంగా వీరభద్రుడిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆలయ అభివృద్ధి కోసం ఎంపీ నిధుల నుండి రూ.10 మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. వీరన్న దయతో మళ్లీ ఎంపీగా గెలిస్తే ఆలయ అభివృద్ధికి మరింతగా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా



మంత్రి పొన్నం ప్రభాకర్ పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. అధికారంతో పొన్నంకు అహంకారం పెరిగిపోయిందని విమర్శించారు. రాజకీయాల్లో హుందాగా వ్యవహరించాలని, పదవులు శాశ్వతం కాదని పేర్కొన్నారు. కేటీఆర్ ను విమర్శించినప్పుడల్లా, పొన్నం స్పందించడం వెనక ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. రాజకీయాల పేరుతో కుటుంబ సభ్యులను విమర్శించడం సరికాదన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మళ్ళీ కేంద్రంలో బిజెపి గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా 350 సీట్ల నుండి 400 వరకు ఎంపీ సీట్లు గెలవనున్నట్లు జోస్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి ఓటు వేయాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాచర్ల కుమారస్వామి, మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

### కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల...



భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం /జనవరి 14/అక్షరం న్యూస్ :

జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు భోగ, భాగ్యాలతో, సిరి సంపదలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సంక్రాతి ప్రతి కుటుంబంలో నూతన కాంతులు నింపాలని, ప్రతి ఇంటా భోగభాగ్యాలను నింపాలని, ఇంటిల్లిపాది పండుగను ఎంతో ఆనందంగా, సంతోషంగా జరుపుకోవాలన్నారు.

## నేడు సంక్రాతి సెలవు కారణం గా ప్రజావాణి కార్యకక్రమం రద్దు ..కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం /జనవరి 14/అక్షరం న్యూస్ :

సోమవారం 15వ తేదీ సంక్రాంతి పండుగ ప్రభుత్వ సెలవు అయినందున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. సెలవు కాబట్టి అధికారులు అందుబాటులో ఉండని కారణంగా ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి కలెక్టరేట్ కు రావొద్దని ఆమె తెలిపారు.

## వరంగల్ పార్లమెంట్ ప్రజలకి సంక్రాంతి శుభాకాంక్షలు.. వరంగల్ ఎంపీ ఆస్పిరెంట్ పెరుమాండ్ల రామకృష్ణ




హన్మకొండ జిల్లా/సుబేదారి /అక్షరం న్యూస్ : వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హన్మకొండలోని ఆర్ట్స్ %డ% సైన్స్ కాలేజీ మైదానంలో తమ చేతుల మీదుగా పతంగులు ఎగరవేయడం జరిగింది. అనంతరం ఎంపి ఆస్పిరెంట్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా మన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో పాటు ప్రజలందరూ కూడా పతంగులు ఎగరవేయడం జరిగిందని చాలా సంతోషకరమని ప్రజలందరూ బంధువుల స్నేహితులతో కలసి సంతోషంగా పండగ జరుపుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వంలో మొదటిసారిగా ప్రజలు సంక్రాంతి పండుగలు జరుపుకుంటున్నారని ప్రజలందరికీ కూడా రామకృష్ణ కృతజ్ఞతలు తెలియజేశాడు.వరంగల్ ప్రజలు నాయిని రాజేందర్ రెడ్డి ని గెలిపించి స్వాగతించారనీ అదేవిధంగా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరి ప్రజలందరికీ కూడా సంక్రాంతి శుభాకాంక్షలు డాక్టర్ రామకృష్ణ తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా నాయకులతో పాటు ప్రజలు పాల్గొన్నారు.

## సంక్రాతి పండుగ సందర్బంగా ముగ్గులపోటీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే నాయిని





హన్మకొండ జిల్లా /57వ డివిజన్ /అక్షరం న్యూస్:

హన్మకొండ నగరంలోని సమ్మయ్యనగర్ లో నిర్వహించిన ముగ్గుల పోటీలో పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి. హన్మకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హాజరై ముగ్గులను వీక్షించారు. అనంతరం ముగ్గుల పోటీలో గెలుపొందిన మొదటి విజేత తౌటమ్ మహేశ్వరి, రెండవ బహుమతి విజేత పోతుగంటి సృజన, మూడవ బహుమతి విజేత దేవర చంద్రలకు బహుమతు లు అందచేయడం జరిగింది, పోటీలో పాల్గొన్న వారందరికి కన్సోలేషన్ బహుమతులను ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో కాలని పెద్దలు జె. సుధాకర్. ఆర్.నర్సింహా, డి. దామోదర్, వై. నారాయణ, టి. వెంకటయ్య , ముగ్గుల పోటీ జడ్జిలు డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ ఎన్. రవళి, కొ కనివ్నర్స్ బర్ల అనిల్, ఎస్. పాల్సన్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ జిల్లాలను తగ్గిస్తారా !

**నంల్తానాబాద్,(పెద్దవల్లి జిల్లా),జనవరి 14,అక్షరం న్యూస్.**

**(మహమ్మద్ యూసుఫ్ అలీ.)**




జిల్లాల ఏర్పాటు శాస్త్రీయంగా లేదని,వాటిని పునర్వ్యవస్థీకరణ అవసరమనే ఆలోచన లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఉన్నట్లుగా తెలుస్తుంది. 10 జిల్లాలను 33 జిల్లాలుగా విభజించడం లో రాజకీయ లబ్ది మాత్రమే చూసుకున్నారని,ఈ విభజనపై బడ్జెట్ సమావేశాల్లో చర్చించి, ప్రజాభిప్రాయం మేరకు నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. 464 మండలాలను 612 మండలాలుగా 37 రెవెన్యూ డివిజన్ల ను 74, గా 8368 గ్రామపంచాయతీలను 12,769 గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేస్తూ గత తెరాస ప్రబుత్వం నిర్ణయం తీసుకుంది. అందుకు తగినట్లు గా జిల్లాల్లో కలెక్టరేట్ల భవన నిర్మాణం త్వరిత గతిన పూర్తి చేయడం,కొత్త అనుమానాలకు తావిస్తుంది. కలెక్టరేట్ల నిర్మాణం లో ఎంత తొందర పాటు చూపించారో, అంత తొందరగా సిబ్బంది నియామకం చేపట్టలేదు. నూతన కార్యాలయాల్లో సిభంది కొరత అలాగే ఉంది. నిజంగా పాలన యంత్రాంగం లో వేగం పెంచేందుకే జిల్లాలను ఏర్పాటు చేశారని అనుకుంటే మరి సిబ్బంది ను ఎందుకు నియమించుకోలేక పోయారు అనే ప్రశ్న తలెత్తుతుంది. ప్రజాభిప్రాయ సేకరణ,లేకుండా,రాజకీయ పరంగా మేలు జరుగుతుందనే ప్రదేశాలను జిల్లాలు గా ప్రకటించారని, పార్టీ నాయకులకు మేలు చేసే విధంగా కలెక్టరేట్ల భవన నిర్మాణం జరిగిందని, ఆరోపణలు మొదటి నుంచే ఉన్నాయి. స్థానిక నేతలు తమ భూములకు సమీపంలో కలెక్టరేట్లను కట్టించుకుని తమ భూముల విలువ పెంచుకునేందుకు ప్రయత్నించారన్న ఆరోపణలు కూడ గతం లో వచ్చాయి.ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జిల్లాలను పునర్వ్యవస్థీకరిస్తామని ప్రకటించడం తో ప్రతి పక్ష పార్టీ ల్లో గుబులు మొదలయ్యిందని చెప్పుకోవచ్చు.ఎన్ని జిల్లాలను తగ్గిస్తారు.? ఏ ప్రాతిపదికన జిల్లా ను గుర్తిస్తారో అనే చర్చ కూడ మొదలయ్యింది. పైగా జ్యూడిషియల్ కమిషన్ ఏర్పాటు చేసి ప్రజాభిసేకరణ చేస్తామని చెప్పడం కూడ కొంత వరకు షాక్ ఇచ్చినట్లుగా అయ్యింది. మంచి దూకుడు మీదున్న ముఖ్య మంత్రి గత ప్రభుత్వ పని తీరు, జరిగిన అక్రమ లావా దేవీల పై ఫోకస్ పెట్టి ఒక్కొక్కటి ప్రజల ముందుకు తెస్తున్నారు. ముఖ్య మంత్రి వద్ద జిల్లాలకు సంభంచిన ఏదో సమాచారం ఉందని , దాన్ని ఆధారంగా చేసుకుని ముఖ్య మంత్రి జిల్లాల విభజన పై దృష్టి సారించారని రాజకీయ పండితుల విశ్లేషణ. జిల్లా గా ఏర్పడిన ప్రదేశం లో భూముల విలువ విపరీతంగా పెరిగి పోయింది, జనాలు అభివృద్ధి చెందుతున్న పట్టణంగా జిల్లా కేంద్రాల్లో తమ తమ స్థాయిలో భూముల్లో పెట్టు బడులుపెట్టారు.ముఖ్యమంత్రి జిల్లాలను ఏ కొంచెం టచ్ చేసినా ప్రజా వ్యతి రేకత రావడం ఖాయం. పక్క రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ లోని అమరావతి లాంటి పరిస్తితులు ఏర్పడవచ్చు, ప్రజలు రోడ్ల పైకి వచ్చే ఆస్కారం కూడ ఉంది. అయితే రేవంత్ రెడ్డి లాంటి నాయకుడు వ్యవస్థీకృతమైన జిల్లాల విషయం లో నిజంగా చర్యలు తీసుకుంటారా ! అనేది వేచి చూడాల్సిందే.

## శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో భక్తి శ్రద్దలతో ధనుర్మాస మహొత్సవం








### ముఖ్యఅతిథి ఎమ్మెల్యే వివేక్ కొడుకు గడ్డం వంశీకృష్ణ

మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,జనవరి14 (అక్షరం న్యూస్): మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో చేపడుతున్నా"ధనుర్మాస మహొత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం"గోదా రంగనాథుల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు.ఆ కల్యాణోత్సవానికి చెన్నూర్ శాసన సభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి తనయుడు గడ్డం వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.దాంతో ఆ దేవాలయంలో జరిగిన అభిషేకంలో ఆయన అక్షింతలు వేసారు.తదానంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వంశీ పాల్గొన్నారు.ఆ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి పిన్నంటి రఘునాథ్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు కోటేశ్వరావు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లెరాజు,పార్టీ నాయకులు మహంకాళి శ్రీనివాస్,యాకూబ్ ఆలీ,నీలం శ్రీనివాస్ గౌడ్,సొత్కు సుదర్శన్,బండి సదానందం,పలిగిరి కనకరాజు,గండి కుమార్ గౌడ్,ఎర్రబెల్లి రాజేష్,సంగ బుచ్చయ్య,కొట్టే రాజయ్య,ఆకుల రాజయ్య,బింగి శివ కిరణ్,మారపల్లి రాజయ్య,సంగ రవి,రేషవేనమల్లేష్, సత్యపాల్,చంద్రమోహన్,రాం సాయి,పల్లె దినేష్,శ్రీకాంత్ రెడ్డి,కిట్టు,మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

### ఆర్కేపి సిఎస్ఐ చర్చిలో పరిశుద్ధ కార్మికులను సన్మానించిన వంశీకృష్ణ

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల సి ఎస్ ఐ- సెయింట్ పీటర్స్ చర్చి దేవాలయంలో ఆదివారం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిశుద్ధ కార్మికులు అలాగే సింగరేణి సివిల్ కాంట్రాక్ట్ పరిశుద్ధ కార్మికులు 200 మందికి ఘనంగా సన్మానం చేశారు.ఆ కార్యక్రమానికి చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ కొడుకు గడ్డం వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై ఆ పరిశుద్ధ కార్మికులను తరించడంతోపాటు క్రిస్మస్ పండుగ బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు.ఆ కార్యక్రమంలో సీఎస్ఐ చర్చి ఫాస్టర్ రెవరెండ్ జాషువా,మందమర్రి పాస్టర్ రెవరెండ్ సైమన్, చర్చి కమిటీ సెక్రటరీ డోలుకల దేవిడ్,స్టువర్టు దేవానందం పిసిసి సెక్రటరీ రఘునాథరెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు యువ నాయకులు సత్యపాల్,ఎర్రబెల్లి రాజేష్ బింగి శివ కిరణ్,పలిగిరి కనకరాజు, కుమార్,రాజయ్య ఆలయ కమిటీ సభ్యులు క్రైస్తవ సోదరీ సోదరులు పరిశుద్ధ కార్మికులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్ట్సు అండ్ సైన్స్ కళాశాలలో పతంగుల ఉత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గున్నా పశ్చిమ ఎమ్మెల్యే. నాయిని





హన్మకొండ జిల్లా /సుబేదారి /అక్షరం న్యూస్ :గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కైట్ ఫెస్టివల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యాడు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కైట్ ఫెస్టివల్ ను ప్రారంభించి అక్కడికి వచ్చిన యువతీయువకులతో కలిసి పతంగులను ఎగురవేశాడు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన్ని ప్రజలు ఆనందోత్సహాలతో జరుపుకోవాలన్నారు. ఈ సందర్భంగా తన చిన్ననాటి జ్ఞాపకాలను ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు. సంక్రాంతి పండగ సమయంలో బాల్యంలో తన మిత్రులతో కలిసి పండగ ను ఆనందోత్సాహాలతో జరుపుకొనేవారమని, పండగ సందర్భంగా పతంగులను ఎగురవేసేవారమని అన్నాడు.గతంలో ఎంతో వేడుకగా , ఉత్సాహంగా పండగలను జరుపుకునేవారని తెలిపాడు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు %వజ% శ్రీనివాస్,పర్యాటక శాఖ, మున్సిపల్ అధికారులు, పలువురు కార్పొరేటర్లతో పాటు చిన్నారులు, యువతీయువకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సంక్రాంతి అంటే ఆడపడచుల సరదాలు

హైదరాబాద్,జనవరి14 (అక్షరం న్యూస్:

పచ్చని లోగిళ్లు, రంగు రంగుల ముగ్గులు, గొబ్బెమ్మలు, పట్టు పావడా రవికెలో మెరిసి పోయే అచ్చతెనుగు ఆడపడచులు, అరిసెలు, మణుగుబూలు, కొత్త అల్లుళ్లు, కోడి పందేలు, ఆటపాటలు, సరదాలు.... సంక్రాంతి అంటే ఇవన్నీ. గోదాదేవి రోజుకో పాశురంతో శ్రీరంగనాథుడిని కీర్తించి ఆయనలో ఐక్యమైన రోజుగా ఈ వేడుక జరుపుతారు. దీంతో ధనుర్మాసం ముగిసిపోతుంది. మరుసటి రోజు సంక్రాంతి. సూర్యుడు ధనస్సు రాశి నుంచి మకరరాశిలోనికి ప్రవేశించడంతో ప్రజలు అందరూ మకర సంక్రాంతి పర్వదినం జరుపుకుంటారు. పొంగళ్లు పొంగించి, పెద్దలను... పూర్వీకులను స్మరించుకుని పితృ తర్పణాలతో వారి ఆశీస్సులు అందుకుంటారు. ఇక మూడోరోజు కనుమ పండుగ. మానవ జీవితంతో ముడిపడిన పశువుల బాగోగులూ చూసుకోమని సూచించే పండుగ ఇది. భోగి పండుగ నుంచి కనుమ పండుగ వరకు ముత్తైదువులు, యువతులు గౌరీ నోమునోస్తారు. మట్టితో గౌరి, ఈశ్వరుడు, నంది తదితర విగ్రహాలను తయారు చేసి వాటిని పసుపు, కుంకుమలు, పూలు, పండ్లతో పూజిస్తారు. గొబ్బియల్లో.. గొబ్బియల్లో అంటూ యువతులు గొబ్బెమ్మ పాటలు పాడుతూ నృత్యం చేస్తారు. ఈ దృశ్యాలు పండుగ సంబరాలకు వన్నె తెస్తాయి.

## కోడి పందాలకు వందల ఏళ్ల చరిత్ర

- కాక్ ఆఫ్ ద గేమ్‌లో పందాలపై ఆనవాళ్లు
- పండగలో పందెం రాయుళ్ల హడావిడి
- కోళ్లకు కత్తులు కట్టేందుకు రంగం సిద్ధం

హైదరాబాద్,జనవరి14 (అక్షరం న్యూస్:

మనదేశంలోనూ అనాదిగా కోడిపందేలు జరుగుతూనే ఉన్నాయి. పల్నాటి యుద్ధంలోనూ దీని ప్రస్తావన ఉంది. మధ్య యుగాల నాడు ఈ కోడి పందేలు చూస్తూ ఆనందించడమే కాదు... గెలుపోటములపై పందేలు కాసేవారు. చివరకు రాజ్యాలు కూడా ఫణంగా పెట్టేవారు. అయితే ఇప్పుడు రాజ్యాలు లేకపోయినా.. కోడిపందేలపై బెట్టింగుల జోరు ఓ రేంజ్‌లో జరుగుతుంది. ఆనాటి ఆచారమే నేటి వరకూ కొనసాగుతోంది.కోడి పందాల చరిత్రకు వందల ఏళ్ల చరిత్ర ఉంది.ఆరువేల సంవత్సరాల క్రితం నుంచే అనేక దేశాల్లో ఈ క్రీడ ఉండేదని చెప్పేందుకు చారిత్రక ఆనవాళ్లున్నాయి. 1646లో జార్జి విల్సన్ అనే రచయిత కాక్ ఆఫ్ ది గేమ్ అనే పుస్తకంలో కోడి పందేల గురించి ప్రస్తావించారు. అమెరికా, జపాన్, ఇరాన్, ఇండోనేషియా, బ్రెజిల్, పెరు, ఫిలపైన్స్, మెక్సికో, ఫ్రాన్స్, క్యూబా, పాకిస్తాన్ మొదలైన దేశాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో ఈ కోడి పందేలు ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి.

అందుకే కోడి పందాలకు గోదావరి జిల్లాల్లో క్రేజ్ ఏర్పడింది. మరోవైపు పండగ సమీపిస్తున్న వేళ కొందరి ధ్యాసంతా కోడిపందాలపైనే ఉంది. పందాలకు అనుకలంగా నిర్ణయం ఉంటుందా లేదా అన్నదే ఇప్పుడు చర్చ సాగుతోంది. సంప్రదాయ పందేలకు ప్రభుత్వం అడ్డు చెప్పబోదన్న ఆశతో చాలామంది నిర్వాహకులు ఉన్నారు. ఏటా పశ్చిమ గోదావరి జిల్లాలో 450 బరులు ఏర్పాటవుతాయి. సంక్రాంతి మూడు రోజులూ కోట్ల రూపాయల విలువైన పందేలు కడతారు. అయితే ఈసారి కచ్చితంగా కోడిపందేలు లేనట్టేనని కొందరు అంచనా వేస్తుంటే, పండగ దగ్గర పడేసరికి తమకు వాతావరణం సానుకూలం అవుతుందని మరికొందరు ధీమాతో ఉన్నారు. నిజానికి, ఈసారి పెద్దఎత్తున పందేం ఆడేందుకు నిర్వాహకులు సిద్ధమయ్యారు. పండగకు రెండు నెలల ముందునుంచే, ఈ జిల్లాలో పెద్ద పెద్ద బరులు ఏర్పాటు చేయడం మొదలయింది. నిర్వాహకులు జాతి పుంజులపై లక్షల రూపాయలు ఖర్చుపెట్టుకొన్నారు. భీమవరం, ఉండి, పాలకొల్లు, ఆకివీడు, కాళ్ల, వీరవాసరం, కొణితివాడ, ఆచంట, పెనుమంట్ర, నర్సాపురం, మొగల్తూరు, యలమంచిలి, కలగంపూడి, జంగారెడ్డిగూడెం, కొవ్వూరు, గణపవరం, ఉంగుటూరు ప్రాంతా ల్లో పందేం కోళ్లకు ప్రత్యేకంగా తర్ఫీదు ఇస్తున్నారు. హైకోర్టు తీర్పు ప్రభావం ఈ ప్రాంతాల్లో కనిపిస్తోంది.

## కోనసీమలో సీమాంతర కోళ్ల పందాలు

- బరికి రెడీ అవుతున్న పందెంరాయుళ్లు



హైదరాబాద్,జనవరి14 (అక్షరం న్యూస్:

గోదావరి జిల్లాలో నిర్వహించే కోడి పందేల గురించి ఎంత చెప్పకున్నా తక్కువే. ఇప్పటికే కోనసీమలో సంక్రాంతి సందడి మొదలైంది. భోగి మంటలు, రంగురంగుల ముగ్గులు, పిండి వంటలు, ఇంటి నిండా బంధువులు... సంక్రాంతి అంటే వారం రోజుల పాటు ఇంటింటా సందడే సందడి. ఇదంతా ఒక ఎత్తు అయితే పండుగ సమయంలో పందాలకే పెద్దపీట వేస్తారు. పైగా ఈసారి కోడి పందేల్లో ఓ ప్రత్యేక ఉంది. పందెం కోళ్లు యుద్ధానికి సిద్ధమవుతున్నాయి. సంక్రాంతి వచ్చిందటే చాలు జిల్లాలో కోడిపందేలా జోరు కొనసాగుతుంది. కోర్టులు, ప్రభుత్వం, పోలీసులు ఎంత కఠినంగా వ్యవహరంచినా వెనక్కి తగ్గరు. పైగా తమిళనాడు లాంటి ప్రాంతాల్లో కోడి పందేలకు ప్రత్యేక టోర్నమెంట్‌లు ఉంటాయని, ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే ఆంక్షలు ఉంటాయంటూ మండిపడుతున్నారు. ఎన్ని హెచ్చరికలు ఉన్నా పందేల విషయంలో వెనుకడుగు వేయరు. ప్రధానంగా ఈసారి వెరైటీ కోళ్లు బరిలో ఉండబోతున్నాయి. ఓ వైపు తమిళనాడు కోళ్లుమ మరోవైపు పాక్ కోళ్లు, ఇంకో వైపు స్థానికంగా పెంచిన కోళ్లు కూడా బరిలోకి దిగబోతున్నాయి. ఇప్పటికే జిల్లాలో వీటిని దిగుమతి చేసుకున్నారు. న్యాయస్థానాల ఆదేశాలు.. పోలీసుల ఆంక్షలు చివరి నిమిషంలో ఆచరణకు నోచుకోక పోవడం పరిపాటిగా మారింది. ఈ పందేల్లో పాల్గొనేందుకు ఇతర రాష్ట్రాల నుంచి సైతం పలువురు తరలివస్తుంటారు. ఈ ఏడాది జిల్లాలో పందేలకు తమిళనాడుకు చెందిన కోళ్లు ముందుగానే కాళ్లు దువ్వుతున్నాయి. రాజమహేంద్రవరంలో ఈ కోళ్లను పెద్ద ఎత్తున విక్రయిస్తున్నారు. ప్రస్తుతం ఒక్కో కోడి ధర రూ.నాలుగు వేల నుంచి రూ.10 వేలకు పైగా పలుకుతోంది. కోరుకొండ, రాజమహేంద్రవరం గ్రామీణం, రాజానగరం తదితర ప్రాంతాల్లో ఇప్పటికే కోడి పందేల జోరు కొనసాగుతుండగా, పందెంకోళ్ల పెంపకం ఓ కుటీర పరిశ్రమగా మారింది. ఈ సీజన్ వస్తే కోళ్లలో రకాన్ని ఆధారంగా రూ.వేలల్లో ధర నిర్ణయిస్తున్నారు. పందేల నిర్వహణకు పది రోజుల ముందే కొనుగోలు చేసి వాటికి మంచి ఆహారం, తర్ఫీదు ఇచ్చి సిద్ధం చేసేందుకు ప్రత్యేకంగా శిక్షకులను సైతం ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇక గోదావరి కోళ్లతో పాకిస్తాన్ కోళ్లు పోటీపడ బోతున్నాయి. గెలిస్తే కోడిని వండుకుని తినే ఆచారం ఉంది. సంక్రాంతి వేళ గోదావరి జిల్లాల్లో పందెంకోళ్ల మాంసం తప్ప..బ్రాయిలర్, మామూలు కోళ్ల మాంసం కూడా ముట్టుకోరు. పందెంకోడిని బంధుమిత్రులకు వండిపెట్టడం ఓ ప్రత్యేకత. సంక్రాంతి వేళ కోడి పందేలు నిర్వహించేడమే కాదు... ఒక్కో కోడికి రూ. వేల నుంచి లక్షలు ఖర్చు చేసి ఖరీదైన, బలమైన తిండి పెడతారు. వాటికోసం ప్రత్యేక ట్రైనర్లు కూడా ఉంటారు. పందాల్లో పాకిస్తాన్ కోళ్లకు మంచి క్రేజ్ ఉంది. అందుకే ఈ మధ్య థైవాన్, మలేషియా, ఇండోనేషియా, పాకిస్తాన్ లాంటి ప్రాంతాల నుంచి కూడా కోనసీమ పెంపకం దారులు బ్రీడ్ తెప్పించి పెంచుతున్నారు. ముఖ్యంగా కత్తులు కట్టకుండా వేసే పందాలకు పాకిస్థాన్ బ్రీడ్ కోళ్లు బాగా ఉపయోగ పడుతున్నాయని చెబుతున్నారు. ఒకప్పుడు వేల రూపాయల్లో మొదలైన కోడి పందాలు ఇప్పుడు కోట్ల రూపాయల్లో చేతులు మారుతు న్నాయి. తూర్పుగోదావరి జిల్లాలో గతేడాది వంద కోట్ల రూపాయలకు పైగా చేతులు మారాయ్. పశ్చిమగోదావరి జిల్లాలోనూ ఈలెక్క పెరిగిందే కానీ తగ్గలేదు. ఇక పందెంలో వీర మరణం పొందిన పుంజుల .. మాంసానికి చాలా డిమాండ్. వాటిని పెంచడానికి అత్యంత బలమైన ఆహారం పెట్టడంతో ఆ మాంసం రుచి ప్రత్యేకంగా ఉంటుంది. అందుకే పందెంలో ఓడిన కోడిని దక్కించుకునేందుకు వేలం పాటలు జరుగుతాయి.

## వైభవంగా గోదాదేవి రంగనాథుని కళ్యాణం

### గోవింద నామస్మరణతో మారుమ్రోగిన ఆలయం

కరీంనగర్/ చిగురుమామిడి/జనవరి 14 (అక్షరం న్యూస్)

ధనుర్మాసోత్సవాల్లో భాగంగా చిగురుమామిడి మండలం సుంధరగిరి గ్రామం లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో గోదాదేవి రంగనాథుల కళ్యాణం అంగరంగ వైభవంగా ఆదివారం రోజు నిర్వహించారు. వేద పండితులు... శేషంసత్యనారాయణ చార్యులు, రమణాచార్యులు, శ్రీనివాసచార్యులు, శేషం నరసింహ చార్యులు ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణాల మధ్య కల్యాణాన్ని జరిపించారు. కల్యాణోత్సవానికి భారీగా ఎత్తు న దంపతులతో పాటు, భక్తులు భారీ సంఖ్యలో హాజరై తిలకించారు. విష్ణు చిత్తుడి కుమార్తె గోదాదేవితో అవతారమూర్తి పాండురంగనాథస్వామి కళ్యాణం మంగళవాయిద్యాల నడుమ కనుల పండుగగా జరిగింది. జీలకర్రబెల్లం అనంతరం భక్త జనుల గోవింద నామస్మరణల మధ్య గోదాదేవి మెడలో రంగనాథస్వామి మంగళసూత్రధారణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో చిగురుమామిడి జడ్పీటిసి గీకురు రవీందర్ పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ చైర్మన్ గందే సంపత్, ఆలయ జూనియర్ అసిస్టెంట్ కవిత, జెడ్పిటిసిని శాలువాతో సన్మానించారు. గోదాదేవి కళ్యాణ మహోత్సవం లో భాగంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన దాత ఎలగందుల వెంకటయ్య బూదమ్మ, కుమారుడు ఆర్ 99 యూట్యూబ్ ఛానల్ నిర్వాహకులు, తెలుగు ప్రభ హుస్నాబాద్ అర్ సి ఇంచార్జ్ ఎలగందుల రవీందర్ వీరి సతీమణి ప్రభాదేవి, కుమారుడు కరణ్ జైవీర్ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అదేవిధంగా ఇందుర్తి గ్రామంలోని హరిహర క్షేత్రంలో గోదాదేవి రంగనాథుల కళ్యాణం వేద పండితులు గుజ్జ రాజన్న శర్మ, కిరణ్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణల మధ్య కళ్యాణాన్ని జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గందె సంపత్, ధర్మకర్తలు బోల్ల బత్తిని మహేష్, మంతెన మహేందర్, తాళ్ల పెల్లి కిరణ్, శ్రీ మూర్తి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, శ్రీ రామోజీ రాజకుమార్,బొల్ల బతిని రాజు, శ్రీకాంత్, మెరుగు కుమార స్వామి, అడేపు శ్రీనివాస్, గోగురి రాజీ రెడ్డి, శ్రీ మూర్తి అశోక్, వంతడపుల వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.





## మానవత్వం చాటుకున్న108 సిబ్బంది



నాగర్ కర్నూల్ జిల్లా/తెలకపల్లి/జనవరి 14 (అక్షరం న్యూస్).

ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది 108 అత్యవసర సేవల సిబ్బంది అందించిన వివరాల ప్రకారం నాగర్ కర్నూల్ మండలం ఎండబెట్ల గ్రామానికి చెందిన వేపూరి ధర్మయ్య ఆదివారం సాయంత్రం తన ద్విచక్ర వాహనంపై అచ్చంపేట నుండి నాగర్ కర్నూల్ వెళ్తుండగా తెలకపల్లి మండల పరిధిలోని రాకొండ గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డుమీద పడి అతడు తీవ్రంగా గాయపడగా సమాచారం అందుకున్న 108 అత్యవసర సేవల సిబ్బంది ఈఎంటి శ్రీకాంత్, పైలట్ రాముడు లు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని తీవ్రంగా గాయపడిన వేపూరి ధర్మయ్యకు ప్రథమ చికిత్స చేసి నాగర్ కర్నూల్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన ధర్మయ్య దగ్గర ఉన్న ఒక మొబైల్ ఫోను ,బైకు తాళం, నగదు 76, 500 రూపాయల నగదును అతని భార్యకు జిల్లా వైద్య డ్యూటీ డాక్టర్లు, అధికారులు, సిబ్బంది ,పోలీసుల సమక్షంలో అప్పజెప్పి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మండల ప్రజలు అత్యవసర సిబ్బంది అయినా ఈఎంటి శ్రీకాంత్ , పైలట్ రాముడు లను అభినందించారు.



# సంక్రాంతి అంటే సరదాలే

- కోడి పండదాల కోసం భారీగా ఏర్పాట్లు
- పోలీసు హెచ్చరికలు బేఖాతరు

హైదరాబాద్,జనవరి14 (అక్షరం న్యూస్:

సంక్రాంతి సంప్రదాయం ముసుగులో కోడి పందాలే పండగగా భావిస్తున్నారు. పందెంరాయుళ్లు ఇప్పటికే వందల సంఖ్యలో మేలు జాతి కోడి పుంజులు, రూ.లక్షల నగదు సిద్ధం చేసుకుని బరిలోకి దిగటానికి ఉవ్విళ్లూరుతున్నారు. పందేల కోసం వస్తున్న వారికి సకల సౌకర్యాలతో ఏర్పాట్లు చేశారు. సంక్రాంతి వస్తుందంటే పందెంరాయుళ్ల సందడి అంతా, ఇంతా కాదు. నాలుగైదు రోజులపాటు వీరంతా పూర్తిగా పందేల్లో మునిగి తేలుతుంటారు. ఇప్పటికే కోడి పుంజలను తీసుకుని ఖరీదైన కార్లలో ఉభయగోదావరి జిల్లాలకు తరలివెళ్లారు. రూ.10 వేల నుంచి రూ.2 లక్షల వరకు పందేల లెక్కన ఆయా మూడ్రోజుల్లో రూ.5 కోట్ల మేర చేతులు మారనున్నట్లు అంచనా. రాత్రిళ్లూ వీటి నిర్వహణకు ఫ్లడ్‌లైట్లను అమర్చుతున్నారు. పందేలను తిలకించటానికి బాపట్ల, రేపల్లె, పొన్నూరు, ప్రత్తిపాడు, తెనాలి, వేమూరు నియోజకవర్గాలతోపాటు కృష్ణా జిల్లా అవనిగడ్డ, మచిలీపట్నం, ప్రకాశం జిల్లా చీరాల నియోజక వర్గాల నుంచి వేల సంఖ్యలో ప్రజలు తరలిరానున్నారు. బాపట్ల పట్టణంతోపాటు, బాపట్ల, కర్లపాలెం, పిట్టలవారిపాలెం మండల గ్రామాలకు చెందిన పదుల సంఖ్యలో పందెంరాయుళ్లు భీమవరం, పాలకొల్లు, నరసాపురం, భీమడోలు, నల్లజర్ల, దేవరపల్లి ప్రాంతాలకు స్నేహితులతో కలిసి వెళ్లారు. వీరి కోసం ఆ ప్రాంతంలో ప్రత్యేక బస, భోజన ఏర్పాట్లు చేశారు. వాటిలో రూ.లక్షలు పోగొట్టుకుంటున్నా ఆడటం మాత్రం

ఆగటం లేదు. పోలీసులు ఎంతగా నిఘా పెట్టినా స్థానికంగా రహస్య ప్రాంతాల్లో పందేలు నిర్వహిస్తున్నారు. పోలీసులు చిన్న, చిన్న వాటిని మాత్రమే అడ్డుకోగలుగు తున్నారన్న విమర్శలున్నాయి. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నిబంధనలకు విరుద్ధంగా కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. పోలీసులు బందోబస్తు నిర్వహిస్తారని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా పందేలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కోడి పందేలపై మళ్లీ అదే సస్పెన్స్. జరుగుతాయా..! లేదా? అని. కోర్టుల ఆదేశాలు.. పోలీసుల హడావుడి... మైకుల్లో ప్రచారాలు, కత్తులు, పుంజుల స్వాధీనం, బరుల ధ్వంసం, నిర్వాహకుల అరెస్టులు అన్నీ సాగిపోతున్నాయి.పండగ మూడు రోజులూ పందేలు జరుగుతాయి. మీరొచ్చేయండి.. అంటూసందేశాలు. ఇందుకు తగినట్టుగా పందేల బరులూ సిద్ధమైపోతున్నాయి. నిర్వాహకులు కోళ్లు, కత్తులు సిద్ధం చేసుకుంటున్నారు. ఓచోట పోలీసులు బరిని ధ్వంసం చేస్తే.. మరోచోట బరులు ఏర్పాటు చేస్తున్నారు. వీఐపీ గేలరీలు, పేకాటకు ఫ్లడ్‌లైట్లు, భారీగా మద్యం దుకాణాలు అన్ని ఏర్పాట్లూ చకచకా సాగిపోతున్నాయి. వారం రోజులుగా అనేక ప్రాంతాల్లోని పందెం బరులను పోలీసులు తొలగించారు. పోలీసులు ఓవైపు తొలగిస్తూ ఉంటే.. నిర్వాహకులు మరో ప్రాంతంలో బరులను ఏర్పాటు చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత గత ఏడాది అధికార, ప్రతిపక్ష పార్టీలు పోటా పోటీగా పందేలు నిర్వహించారు. ఈసారి కొంత సస్పెన్స్ కొనసాగుతున్నా.. చివరికి అంతా సజావుగా సాగుతుందని అంటున్నారు. కాగా, భీమవరంలో కోడి పందేలు చూసేందుకు ఏటా స్నేహితులు, బంధువుల కుటుంబ సభ్యులతోపాటు సుమారు రెండు లక్షల మంది టూరిస్టులు వచ్చేవారు. ఈసారి ఆస్థాయిలో వచ్చే అవకాశం లేదని భీమవరం ప్రాంత హోటల్ యజమానులు చెబుతున్నారు. తూర్పు గోదావరి జిల్లా కోనసీమలో 20కిపైగా పెద్ద బరులు, వందకుపైగా చిన్న బరులు సిద్ధం చేస్తున్నారు. పెద్ద ఎత్తున జరిగే పందేలను తిలకించేందుకు పందెపురాయుళ్లు కోనసీమకు క్యూ కడుతున్నారు. కృష్ణా జిల్లాలో కోడి పందేలకు ఎలాంటి అనుమతులు లేవని పోలీసులు ఆంక్షలు విధించినప్పటికీ భారీస్థాయిలో బరులు సిద్ధమయ్యాయి. విజయవాడ చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాలతోపాటు గుడివాడ, గన్నవరం, పెనమలూరు, బంటుమిల్లి, కైకలూరు, నందిగామ, జగ్గయ్యపేట, నూజివీడు ప్రాంతాల్లో బరులను ఏర్పాటు చేశారు. పందెం రాయుళ్లకు ఫోన్లు చేసి పిలుస్తున్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని తోటల్లో నిర్వాహకులు రహస్యంగా బరులు తయారు చేస్తున్నారు. విజయవాడ చుట్టుపక్కల కోడిపుంజులకు కట్టే కత్తులను భారీగా తయారు చేస్తున్నారు. తెలంగాణ నుంచి ఇప్పటికే బెట్టింగ్ బాబులు విజయవాడ చేరుకుని హోటళ్లలో మకాం వేశారు.

# వ్యవసాయ ప్రధానమైనదే సంక్రాంతి

- **పల్లెల్లోనే అసలైన సందడి**
- **పట్టణాల నుంచి పల్లెలకు జనం రాక**



హైదరాబాద్,జనవరి14 (అక్షరం న్యూస్:

మన దేశం ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడిన ప్రాంతం. అందుకే వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థగా చెబుతారు. మరీ ముఖ్యంగా ఈ రంగం ఒక వ్యక్తితో నడిచేది కాదు. వ్యవసాయం ఒక సామూహిక వ్యవహారం. దేశంలో అత్యధిక జనాభా వ్యవసాయ ఆధారిత పనులపైనే జీవిస్తుంటారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించేవారికి వ్యవసాయ పనులే ఉపాధి. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికి రావడం.. దీనికి సంబంధించిన శ్రమ ఫలితాన్ని ఆస్వాదించడం.. ఆ ఆనందాన్ని అన్ని వర్గాల ప్రజలు కలిసి దేశమంతా సంక్రాంతిని జరుపుకుంటారు. ఏడాదిలో ఒక్కసారైనా సొంతూళ్లకు పయనమవుతారు. అదీ సంక్రాంతి సమయంలో అస్సలు మిస్ కారు. ఎందుకంటే పల్లెల్లో అసలైన సందడంతా సంక్రాంతి సమయంలోనే ఉంటుంది. ఓ వైపు అప్పుడే కల్లాల్లోనించి ఇళ్లకు చేరిన ధాన్యపు రాశులు. ఇళ్ల ముందు ముత్యాల ముగ్గులు, వాటి మధ్యలో ముచ్చటగొలిపే గొబ్బెమ్మలు, హరిదాసుల కీర్తనలు, పిండివంటల ఘుమఘుమలు, పట్టణాల నుంచి ఇళ్లకు చేరిన పిల్లలు, బంధుమిత్రులతో సందడి సందడిగా ఉంటుంది. ముఖ్యంగా రైతులు ఆరునెలల పాటు తీరిక లేకుండా వ్యవసాయ పనులు చేసి, అలసిపోయి ఉంటారు. వాటి నుంచి కాస్తంత విరామం తీసుకుని, ఆ అలసటలను సంక్రాంతి సంబరాల ద్వారా తీర్చుకుంటారు. అయితే ఈ పండగను ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా జరుపుకుంటారు. యావత్ భారత్‌లో ఇప్పటికే సంక్రాంతి సందడి మొదలైంది. మరి వీటితోపాటు మన తెలుగు రాష్టాల్లో్ర పండగ ఉత్సాహం కనిపిస్తుంది. మకర సంక్రాంతిని పంటకోతలు, పంట నూర్పిడుల పండగగానూ పిలుస్తారు. ఎందుకంటే ఈ సమయానికల్లా పంట నూర్పిడులు అయిపోయి, ప్రజలు పెద్ద ఉత్సవాలు జరుపుకుంటారు. ఈ రోజున, పంటలలో వారికి సహాయపడిన వారికి కృతజ్ఞత తెలుపుతారు. పంటలలో పశువులు చాలా పెద్ద పాత్ర పోషిస్తాయి. అందువల్ల పండగ తరువాతి రోజు వాటి కోసమే పండగ చేసుకుంటారు. అదే 'కనుమ' పండగ. మొదటిరోజు భూమికి పిల్లలకు, రెండో రోజు మనకు, మూడోరోజు పాడిపశువులకు. ఇక్కడ పశువులను మనకంటే ఉన్నత స్థాయిలో ఉంచారు. ఎందుకంటే వాటివల్లే మనం జీవిస్తూ ఉన్నాం. మన వల్ల అవి జీవిస్తూ లేవు. మనం లేకపోతే అవన్నీ స్వతంత్రంగా, సంతోషంగా ఉంటాయి. కానీ అవి లేకపోతే మనమే జీవించలేము. ఓరకంగా ప్రకృతి పట్ల కృతజ్ఞత, ప్రేమను ప్రకటించే పండగల్లో సంక్రాంతి ఒకటి. అందుకే పండగలన్నింటిలోకీ దీనికి అధిక ప్రాధాన్యముంది. పండగలనేవి మన వర్తమాన, భవిష్యత్తులను స్పృహతో మలచుకోవాలి అనే దాన్ని గుర్తుచేస్తాయి. ఇప్పుడు మనం గత సంవత్సరపు పంటను కోసుకున్నాం. తరువాత పంటను సృష్టించడానికి కావాల్సిన ప్రణాళికను స్పృహతో, పశువులను కూడా పరిగణనలోకి తీసుకుని సిద్ధం చేయాలి. అందువల్ల ఈ మకర సంక్రాంతి పండగ 'పంటల పండగ' అయ్యింది. రైతులు పండించే నవధాన్యాలు ఇంటికి చేరి, గరిసెలు నిండుతాయి. చేతికొచ్చిన కొత్త ధాన్యంలో పాలు కలిపి వండిన అన్నంతో ఈ పండగను ప్రారంభిస్తారు. అంతేకాదు ఈ సంక్రాంతికి తెలుగు వారందరూ కొత్త బియ్యంతో పిండి వంటలు చేసుకుంటారు. ఇంటిల్లిపాది ఒకచోట చేరి, ఈ పండగ జరుపుకుంటారు. అందుకే ఇది పెద్ద పండగ అయ్యింది. ముచ్చటగా మూడురోజులు జరుపుకునే ఈ పండగ. తెలుగు లోగిళ్లలో ఆనంద హేల లాంటిది. దేశవ్యాప్తంగానూ ఈ పండగకు ప్రాధాన్యత ఉంది. అలాగే విదేశాల్లో ఉన్న భారతీయులూ సంక్రాంతిని ఘనంగా జరుపుకుంటారు. సంక్రాంతి అనే పదం 'సంక్రమణము' అనే మూలం నుంచి పుట్టింది. ఈ సమయంలో దేశవ్యాప్తంగా పంటలు చేతికొస్తాయి కాబట్టి ఘనంగా వేడుకలు నిర్వహిస్తారు. అందుకే గ్రామీణ ప్రాంతాల్లో జరుపుకునే దీన్ని రైతుల పండగగానూ దీన్ని అభివర్ణిస్తారు. ఎప్పుడూ గుర్తుకురాని గుమ్మడి సంక్రాంతి రోజున గుర్తుకొస్తుంది. గుమ్మడి పోషకాల గని.

ధాతుపుష్టికి, సంతానవృద్ధికి పనికొస్తుంది. ఏడాదికి ఒకసారైనా గుమ్మడికాయ వంటల్ని తినాలన్నది పెద్దల మాట. గుమ్మడి ఆకారం విశ్వస్వరూపానికి ప్రతీక. గుమ్మడి పాదు కూడా విస్తృతంగా అల్లుకుపోతుంది. మనిషి జీవితాన్ని కూడా ఎంత విస్తృతి చేసుకుంటే అంత ఉత్తమం. ఇరుకైన మనస్తత్వం కలిగుంటే ఇరకాటంలోనే ఉండిపోవాల్సి వస్తుందని గుమ్మడి చెబుతుంది. మనుషుల మీదైనా, వస్తువుల మీదైనా వెర్రివ్యామోహం పనికిరాదు. కరుడుగట్టిన అలాంటి కోర్కెలేవైనా ఉంటే వాటిని వదిలించుకోవాలి. అప్పుడే జీవితం నిశ్చింతగా ఉంటుంది. ఈ మాటను ఊరికే చెబితే ఎవరూ వినరు. భోగిమంట రూపంలో చెబితే వింటారన్నది పెద్దల నమ్మకం. మన లోపల పాతుకుపోయిన పాత చెత్తను వదిలించుకోవడానికి భోగిమంట ఉపకరిస్తుంది. ఒక పూలతోట మీదుగా గాలి వెళితే అది సుగంధభరితం అవుతుంది. అదే గాలి ఒక మురికికాలువ మీదుగా వెళితే దుర్గంధంగా మారిపోతుంది. కాబట్టి వ్యామోహాలకు, వినిమయదారీ సంస్కృతికి దూరంగా ఉండమంటుంది భోగిమంట. అందుకే భోగిమంటల కోసం కేవలం పాడైన చెక్క సామాన్లు, దుంగలతోనే మంటల్ని వేస్తారు. ప్రతి మనిషికీ మనోనిగ్రహం అవసరం. అది లేకపోతే జీవితంలో ఎన్నో సమస్యల్ని కొని తెచ్చుకోవాల్సి వస్తుంది. సన్నని దారంతో ఆకాశంలో ఎగిరే గాలిపటాన్ని అదుపులో పెట్టగలిగినట్లు.. మనల్ని మనం అదుపులో పెట్టుకోవాలని చెబుతుంది గాలిపటం. ఒడుపు లేకుండా లాగితే తెగిపోతుంది. వదలకుండా పట్టుకుంటే ఎగరలేదు. ఈ రెంటినీ సమన్వయం చేసుకుంటూ ఆడిస్తేనే గాలిపటమైనా, జీవితమైనా ముందుకు వెళుతుంది. అయితే చేతిలో దారం ఉంది కదాని ఎంతదూరమైనా గాలిపటాన్ని వదల్లేము. ఏదో ఒక సమయంలో మళ్లీ చుట్టచుట్టి, గుప్పెట్లోకి తీసుకోవాల్సిందే. గాలిపటానికి ఎన్ని రంగులున్నా, ఎంత పొడవు తోక పెట్టుకున్నా దారం చుట్టక తప్పదు. అదే సూత్రం మనిషికీ వర్తిస్తుంది. ఇక సంక్రాంతి వచ్చిందంటే పిల్లలకు మహా సరదా. ఎక్కువ శాతం పిల్లలంతా అమ్మమ్మ, నాన్నమ్మ వాళ్ల ఊళ్లకి వెళ్లి సరదాగా గడుపుతారు. పట్టణాల్లో ఉన్న వారంతా ప్లలెలకు చేరుకుంటారు. నిత్యం పుస్తకాలు, ఆన్‌లైన్ క్లాసులతో కుస్తీ పట్టి, అలసిసొలసిన పసి హృదయాలు గాలి పటాలను ఎగురవేసి ఆనందిస్తారు. రంగు రంగుల గాలి పటాలను పోటాపోటీగా ఎగరేస్తూ కేరింతలు కొడతారు. పండగ పరమార్థాన్ని మరిచిపోయి దాన్ని పరహింసగా మారుస్తున్నాం. నేడు జరుగుతున్న కోడిపందాలే అందుకు నిదర్శనం. కొన్ని ప్రాంతాల్లో జల్లికట్టు, కోడిపందేలకు తరగని చరిత్ర ఉంది. కానీ ఆ రోజుల్లో కోళ్లకు కత్తులు కట్టి, ఆనందించేవారు కాదు. ఇప్పుడు కత్తులు కట్టి, డబ్బు పెట్టి జూదంలా మార్చేశారు. సంక్రాంతికి ఇంటి నిండా ధాన్యం వచ్చిందంటే.. అది పశువుల పుణ్యం. ఏడాది పొడవునా పశువులతో చాకిరీ చేయించడమే కాదు. పండగరోజైనా వాటికి కృతజ్ఞత చెప్పుకోవాలనే ఆ రోజు రైతులు నాగలి కట్టరు. ఎద్దుల మీద కాడి మోపరు. బండ్లు తోలరు. అందుకే 'కనుమ రోజు కాకైనా కదలదు' అంటారు. అందుకే రైతులు కాటిరావల పండగను ప్రత్యేకంగా చేస్తారు. పశువులను శుభ్రంగా కడిగి, కొమ్ములకు జాజు పూసి అందంగా అలంకరిస్తారు. తెల్లవారక ముందే చక్కగా అలంకరించిన గంగిరెద్దులను ఇంటింటికీ తిప్పుతూ, డోలు, సన్నాయి రాగాలకు అనుగుణంగా వాటిచేత చేయించే నృత్యాలు చూడటానికి చాలా రమణీయంగా ఉంటాయి. గంగిరెద్దులను ఆడించేవారు 'డూ..డూ...బసవన్న' అంటూ ఇంటి ముంగిళ్లలో.. 'అయ్యవారికి దండం పెట్టు..అమ్మ గారికి దండం పెట్టు!!' అంటూ వారి కులవృత్తులను ప్రదర్శిస్తారు. డోలు తిప్పుతూ, సన్నాయి పాటలతో గంగిరెద్దుల నృత్యాలతో ఇల్లిల్లూ తిరుగుతారు. ఇంటి యజమాని నిద్ర లేచే వరకూ తన డోలు (గంట) తో శబ్దం చేస్తూనే ఉంటారు. హరిదాసుల కీర్తనలతో ప్లలెలన్నీ మార్మోగుతాయి. 'హరిలో రంగ హరి..!' అంటూ హరిదాసులు గ్రామాల్లో దర్శనమిస్తారు. హరిదాసు వేషధారణ సైతం చూడముచ్చటగా

ఉంటుంది. నడినెత్తిపై చెంబు, తిరుమని ప్టటెలతో, కంచు గ్జజెలు కట్టుకుని గల్లు గల్లుమని శబ్దం చేస్తూ ఇళ్ల వద్దకు వస్తారు. చిడతలు కొడుతూ కీర్తనలు పాడుతారు. సంక్రాంతి అనగానే పిల్లలకు, యువకులకు ముందుగా గుర్తొచ్చేది ఆటల పోటీలు.. యువత చెడుమార్గాలు పట్టకుండా ఉండేందుకు, మానసిక, శారీరక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు ఆటలు దోహదపడతాయి. జూదం, పేకాట, గుండాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు ఆకర్షితులవ్వకుండా, యువతను సన్మార్గంలో నడిపించాలనే సదుద్దేశంతో గ్రామాల్లో సంక్రాంతి క్రీడా ఉత్సవాలను నిర్వహిస్తుంటారు. కొన్ని ప్రాంతాల్లో ఎడ్ల పందాలు కూడా నిర్వహిస్తుంటారు. సంక్రాంతి నెలలో ఇంటి ముందు లోగిళ్లలో పెద్ద పెద్ద ముగ్గులు వేస్తారు. గంటసేపు ట్రెడ్‌మిల్ మీద వ్యాయామం చేసిన శ్రమకు ఇది సమానం. ముగ్గు వేయడం అంటే.. బోలెడన్ని చుక్కలు పెట్టాలి.వాటన్నిటినీ కలుపుతూ లైన్లు వేయాలి. ఒక ఆకారాన్ని తీసుకురావాలి. ఆ క్రమంలో ఎన్నిసార్లు పైకి లేవాలి, ఎన్నిసార్లు కిందికి వంగాలి.. లెక్కపెట్టుకోలేనన్నిసార్లు కదలాల్సి వస్తుంది. ముగ్గు మీద ఏకాగ్రతను సంధించాలి. మహిళలకు ఇదొక మానసికోల్లాసం. మనసుకు, శరీరానికి ఓర్పును, నేర్పును అందించే సృజనాత్మక కళా సంస్కృతి. అదే సందర్భంలో ప్రకృతిలోని తోటి జీవుల పట్ల సానుభూతి తెలియజేస్తుంది. అందుకే వాటికి ఆహారంగా ఉపయోగపడేలా బియ్యపు పిండితోనే ముగ్గులేస్తారు. దీనికోసం ఇంట్లోని సూక్ష్మక్రిములు, చీమలు, బొద్దింకలన్నీ లోగిళ్లలోకి వచ్చి చేరతాయి. తద్వారా ఇల్లు శుభ్రపడుతుంది. పండగకు వారం రోజుల ముందు నుంచి పిండి వంటలు తయారుచేస్తారు. ఈ పండగకు ఆంధ్రప్రదేశ్‌లో అరిసెలు, బూందీ మిఠాయి, లడ్డూలు, చక్రాలు చేస్తారు. తెలంగాణాలో సకినాలు స్పెషల్. బియ్యం, పిండి, వాము, ఉప్పుతో కలిపి సకినాలు తయారుచేస్తారు. ఇక పండగ రోజు పొంగలి, గారెలు చేసుకుంటారు. కనుమ రోజు మాంసాహార ప్రియులకు అసలైన పండగ. ఈ రోజు ఎంతో ఇష్టంగా నాటుకోడి వంటలు చేసుకొని తింటారు. కొత్త అల్లుళ్లు, బంధుమిత్రుల కలయికతో పండగను సరదాగా గడుపుతారు.సంక్రాంతి వస్తే పిల్లలకు భోగిపండ్లు పోసి.. మురిసిపోతుంటారు తల్లిదండ్రులు. ఇప్పుడైతే ఈ సంప్రదాయం తగ్గింది. కానీ ఒకప్పుడు పిల్లలున్న ప్రతి ఇంట్లో భోగిపండ్ల దృశ్యాలు కనువిందు చేసేవి. భోగిపండ్లు అంటే ఈ కాలంలో విరివిగా వచ్చే రేగుపండ్లే. వీటిల్లో గొప్ప ఔషధగుణాలు ఉన్నాయి. చలికాలంలో ఎవరికైనా జీర్ణశక్తి మందగిస్తుంది. పీచు (ఫైబర్) పదార్థాలను ఎక్కువగా తీసుకుంటే కానీ సమస్య తొలగిపోదు. ఒకప్పుడు ఇప్పుడున్నంత ఆరోగ్య చైతన్యం లేదు కనక.. ఆ లోటును పూడ్చేందుకు రేగుపండ్లను తినమనేవారు. రేగులోని జిగట పదార్థం అన్నవాహికను శుభ్రం చేస్తుంది. రేగుపండ్లు శరీరంలో వేడిని పుట్టించే రసాయనాలను ఉత్పత్తి చేస్తాయి.

## ముగ్గురు మిత్రుల కథే నా సామిరంగ


**నేడు విడుదల కాబోతున్న నాగ్ మూవీ**




హైదరాబాద్,జనవరి14 (అక్షరం న్యూస్:

'చాలా విరామం తర్వాత నేను నటించిన మాస్ సినిమా ఇది. నా గత చిత్రాలతో పోల్చితే యాక్షన్ ఘట్టాలు ఎక్కువగా ఉంటాయి. ఈ సంక్రాంతి సీజన్‌లో పర్‌ఫెక్ట్ మూవీ అని చెప్పొచ్చు' అన్నారు అగ్ర హీరో నాగార్జున. ఆయన నటించిన తాజా చిత్రం 'నా సామిరంగ'. విజయ్ బిన్నీ దర్శకుడు. ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా నాగార్జున పాత్రికేయులతో ముచ్చటిస్తూ పంచుకున్నారు. కేవలం 35 రోజుల్లోనే పూర్తయిన నా చిత్రాలు చాలానే ఉన్నాయి. 'నా సామిరంగ' 72 రోజులు పాటు షూటింగ్ జరుపుకుంది. నేను అరవై రోజుల పాటు పనిచేశాను. అయితే షూటింగ్ డేట్ మొదలుకొని రిలీజ్ డేట్ వరకు పక్కా ప్రణాళికతో వేగంగా పూర్తి చేసిన సినిమా మాత్రం ఇదే. మలయాళ మూల కథకు తెలుగు నేటివిటీకి అనుగుణంగా చాలా మార్పులు చేసి ఈ సినిమాను తెరకెక్కించాం. ముగ్గురు మిత్రుల స్నేహబంధం చుట్టూ కథ నడుస్తుంది. ఇందులో ప్రేమ, త్యాగం, నమ్మకం..ఇలా అన్ని అంశాలుంటాయి. హృదయాన్ని కదిలించే ఎమోషన్స్‌తో కూడిన అద్భుతమైన కథ అన్నారు. భోగి, సంక్రాంతి, కనుమ.. ఈ మూడు రోజుల్లో జరిగే కథ ఇది. 1980 నేపథ్యంలో నడుస్తుంది. తెరపై సంక్రాంతి పండగను చూస్తున్న అనుభూతి కలుగుతుంది. కథాంశం తగినట్లు సంక్రాంతి రోజున విడుదల కావడం ఆనందంగా ఉంది. సినిమాలో నా పాత్ర పేరు కిష్టయ్య. అతను స్నేహం కోసం ఎంతవరకైనా వెళ్తాడు. హీరోయిన్ ఆషికా రంగనాథ్‌తో నాకో ప్రేమకథ కూడా ఉంటుంది. దర్శకుడు విజయ్ బిన్నీ కొరియోగ్రాఫర్ కావడం వల్ల పాటలోనే కథను చెప్పే మంచి నేర్పు ఉంది. ఆయనలోని ఈ ప్రతిభ నచ్చే దర్శకుడిగా అవకాశమిచ్చాను. నా స్నేహితులుగా అల్లరి నరేష్, రాజ్‌తరుణ్ అద్భుతమైన పర్‌ఫార్మెన్స్ కనబరిచారు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నా. ఈ నెలాఖరులో షూటింగ్ మొదలవుతుంది. ఆ తర్వాత కొత్త దర్శకుడితో యాక్షన్ సినిమా చేయబోతున్నా. 'పఠాన్' తరహాలో సాగే డిఫరెంట్ యాక్షన్ జోనర్ చిత్రమది.

## రాచరికంలో భయపెట్టేలా సీన్స్




హైదరాబాద్,జనవరి14 (అక్షరం న్యూస్:

విజయ్ శంకర్, అప్సరా రాణి హీరోహీరోయిన్లుగా చిల్ బ్రోస్ ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌పై రూపుదిద్దుకుంటోన్న సినిమా'రాచరికం'. ఈశ్వర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. సురేష్ లంకలపల్లి కథ, కథనాన్ని అందిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. రీసెంట్‌గానే ఈ సినిమాకు సంబంధించిన పూజా కార్యక్రమాలు జరిగాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన అప్డేట్‌ని మేకర్స్ వదిలారు. హీరోయిన్ అప్సరా రాణి పుట్టిన రోజు జనవరి 12 సందర్భంగా ఈ సినిమా నుండి ఆమెకు సంబంధించిన స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ చూస్తుంటే.. ఇప్పటి వరకు గ్లామర్‌కే పరిమితమైన అప్సరా రాణికి ఇందులో అద్భుతమైన పాత్ర లభించినట్టుగా కనిపిస్తోంది. కాళీ మాత ఉగ్ర రూపం దాల్చితే, రక్తంతో ఒళ్లంతా తడిసి ము÷-దదైతే ఎలా ఉంటుందో.. ఈ పోస్టర్‌లో అప్సరా రాణి అలా ఉన్నారు. ఈ పోస్టర్‌తో ఒక్కసారిగా సినిమాపై అంచనాలు పెంచేశారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించి మరిన్ని అప్డేట్స్ వస్తాయని చిత్రయూనిట్ అంటోంది. విజయ రామరాజు, శ్రీకాంత్ అయ్యంగార్, మహబూబ్ బాష, రూపేష్ మర్రాపు, ప్రాచీ థాకర్, లత, ఈశ్వర్ తదితరులు ముఖ్య పాత్రలను పోషిస్తోన్న ఈ సినిమాకు వెంగి సంగీతాన్ని అందిస్తుండగా.. ఆర్య సాయి కృష్ణ కెమెరామెన్‌గా పని చేస్తున్నారు. ప్రస్తుతం అప్సరా రాణికి సంబంధించిన ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నెటిజన్లు కూడా పాజిటివ్‌గా స్పందిస్తుండటం విశేషం.

## సైంధవ్‌పై విభిన్నాభిప్రాయాలు

**వెంకీ బెస్ట్ మూవీ అంటున్న డైరెక్టర్**

హైదరాబాద్,జనవరి14 (అక్షరం న్యూస్:

విక్టరీ వెంకటేష్ కెరీర్‌లో 75వ చిత్రంగా తెరకెక్కిన 'సైంధవ్' సినిమా సంక్రాంతి స్పెషల్‌గా శనివారం ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలోకి వచ్చింది. మొదటి నుండి ఈ సినిమాపై పాజిటివ్ వైబ్సే ఉన్నాయి. సంక్రాంతికి భారీ పోటీ ఉన్నప్పటికీ.. కంటెంట్‌పై ఉన్న నమ్మకంతో మేకర్స్ సంక్రాంతి బరిలోకి 'సైంధవ్'ని దింపారు. ట్రైలర్‌లోనే స్టోరీ మొత్తం చెప్పేసినా.. సినిమా వెంకీ కెరీర్‌లోనే ది బెస్ట్ అని చెప్పుకునే కంటెంట్ ఉంటుందని దర్శకుడు శైలేష్ కొలను మొదటి నుండి చెబుతూ వస్తున్నారు. శైలేష్ చెప్పినట్లే.. ఈ సినిమాలో కంటెంట్ బాగుందని, వెంకటేష్ కెరీర్‌లోనే ది బెస్ట్ చిత్రం అవుతుందని.. ఇప్పటికే ఈ సినిమా చూసిన వాళ్లు సోషల్ మీడియా వేదికగా రియాక్ట్ అవుతున్నారు. నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా 'సైంధవ్' రివ్యూస్ డిఫరెంట్‌గా చూపారు. వెంకీమామ ఇంతకు ముందు సినిమాలతో పోల్చితే.. 'సైంధవ్' బెటర్ స్టోరీ. ముఖ్యంగా రైట్స్ చాలా బాగున్నాయి. ఈ సంక్రాంతికి పైసా వసూల్ సినిమా




ఇది... అంటూ ఓ నెటిజన్ ఈ సినిమాకు 5కి 3 రేటింగ్ ఇచ్చారు. కంగ్రాచ్యులేషన్స్ వెంకీమామ.. నా గుండెల్లో ఎప్పుడూ నువ్వే ఉంటావ్.. వెంకీ 75 సైంధవ్‌తో బ్లాక్‌బస్టర్ కొట్టేశామ్. థ్యాంక్యూ శైలేష్ కొలనుగారు.. అంటూ ఓ నెటిజన్ నిర్మాణ సంస్థకు శుభాకాంక్షలు తెలిపారు. స్టాఫ్ అదిరింది. వెంకీమామ అదరగొట్టాడు. సెకండాఫ్‌లో ÷ట్స్ అయితే మాములుగా లేవు. ఇందులో ఉన్న ఎమోషనల్ సీన్స్‌కి ఫ్యామిలీ ఆడియెన్స్ బాగా కనెక్ట్ అవుతారు. వెంకటేష్ వన్ మ్యాన్ షో. శైలేష్ కొలను ఫ్యాన్ బాయ్ డైరెక్షన్ అంటే ఇలా ఉండాలి.. అంటూ ఓ నెటిజన్ ట్వీట్ చేశారు. ఇప్పుడే సైంధవ్ చూశాను. యావరేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్. వెంకటేష్‌గారు చాలా బాగా చేశారు. ఫస్టాఫ్ కంటే సెకండాఫ్ చాలా బాగుంది. మొత్తంగా అయితే సినిమా వేరే లెవల్. నవాజుద్దీన్ సిద్ధిఖి ఈ సినిమాకి సర్‌ప్రైజ్ ప్యాకేజ్.. అంటూ ఓ నెటిజన్ తన అభిప్రాయం వ్యక్తం చేశారు. సంక్రాంతికి వెంకటేష్ హిట్ కొట్టడం మాములే. 5 సంవత్సరాల తర్వాత మళ్లీ సంక్రాంతికి వచ్చాడు.. హిట్ కొట్టాడు. శైలేష్ కొలను ఈ వెంకీ 75తో మళ్లీ వెంకటేష్‌లోని మాస్ చూపించావ్. డిజప్పాయింటింగ్ యాక్షన్ థ్రిల్లర్ అంటూ ఓ నెటిజన్ 2.75 రేటింగ్ ఇచ్చారు. అంతేకాదు ఈ సినిమాకు పాజిటివ్, నెగిటివ్స్ ఏంటో కూడా చెప్పుకొచ్చారు. వెంకటేష్ అభినయం, కొన్ని యాక్షన్ సన్నివేశాలు ఈ సినిమాకు ప్లస్‌లు అని.. ప్లాట్ నేరేషన్, సంతోష్ నారాయణన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, బోర్ కొట్టించే స్క్రీన్‌ప్లే ఈ సినిమాకు మైనస్‌లని తెలిపాడు. ఇలా కొందరు పాజిటివ్‌గానూ, మరికొందరు నెగిటివ్‌గానూ సోషల్ మీడియాలో స్పందిస్తున్నారు. ఓవరాల్‌గా అయితే మిక్స్‌డ్ టాకే వినబడుతోంది. మరి ఈ సినిమా హిట్టా, ఎ÷-లాపా అనేది కాసేపట్లో వచ్చే రివ్యూలో తెలుసుకుందాం. వెంకీ ల్యాండ్ మార్క్ ఫిల్మ్ అయిన ఈ 'సైంధవ్'ని నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై నిర్మాత వెంకట్ బోయనపల్లి ప్రతిష్టాత్మకంగా నిర్మించారు.

# అన్యాయ కాలంలో ఉన్నందునే న్యాయ్ యాత్ర: రాహుల్





హైదరాబాద్,జనవరి14 (అక్షరం న్యూస్:

దేశంలో అన్యాయ కాలం నడుస్తున్నందునే న్యాయ్ యాత్ర చేపట్టినట్టు కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, వయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. మణిపూర్‌లోని థౌబల్‌లో 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'ను రాహుల్ ఆదివారంనాడు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశ ప్రజలను ఏకం చేయడానికే భారత్ న్యాయ్ యాత్ర చేపడుతున్నామని చెప్పారు.

"చాలా మంది న్యాయ్ యాత్ర ఎందుకని అడుగుతున్నారు. అన్యాయ కాలంలో ఉన్నాము కాబట్టే న్యాయ్ యాత్ర చేపడుతున్నాం. ప్రజలు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అన్నివిధాలా అన్యాయాలకు గురవుతున్నారు. న్యాయ్ యాత్రతో ప్రజలందరిని కలిసి నేరుగా కష్టాలను అడిగి తెలుసుకుంటున్నాం" అని రాహుల్ తెలిపారు.

**సిగ్గుచేటు...**

మణిపూర్ కొద్దిరోజులుగా హింసతో రగులుతోందని, అయినప్పటికీ ప్రజల కన్నీళ్లు తుడవడానికి దేశ ప్రధాని రాకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. "2004 నుంచి నేను రాజకీయాల్లో ఉన్నాను. దేశంలో పాలన మొత్తం కుప్పకూలిన ఒక ప్రాంతానికి రావడం మాత్రం ఇదే మొదటిసారి. గత ఏడాది జూన్ 29 తర్వాత మణిపూర్ ఎంతమాత్రం మణిపూర్‌లా లేదు. ఎక్కడ చూసినా విద్వేష వ్యాప్తి కనిపించింది. లక్షలాది మంది కగడండ్ల పాలయ్యారు. అనేక మంది తమ కుటుంబ సభ్యులను కోల్పోయారు. అయినా ఇంతవరకూ దేశ ప్రధాని వచ్చి ప్రజల కన్నీళ్లను తుడవలేదు. ఇది సిగ్గుచేటు. ప్రధానికి, బీజేపీకి, ఆర్ఎస్ఎస్‌కు మణిపూర్ భారత్‌లో భాగం కాకపోయి ఉండవచ్చు" అని రాహుల్ ఆక్షేపించారు.

**కోల్పోయిన శాంతిని తిరిగి తెస్తాం..**

బీజేపీ రాజకీయాల వల్ల మణిపూర్‌లో కోల్పోయిన శాంతి, సామరస్యాన్ని తిరిగి తీసుకువస్తామని ప్రజలకు రాహుల్ మాట ఇచ్చారు. ప్రజల సాధకబాధకాలు తెలుసుకునేందుకు, శాంతి-సామరస్యాలతో కూడిన న్యూ-విజన్ ఆఫ్ ఇండియాను తెచ్చేందుకు తాము యాత్ర చేపట్టినట్టు చెప్పారు.

# పండుగ పూట విషాదం

- ఆటోను ఢీకొట్టిన కారు
- అక్కడికక్కడే నలుగురి మృతి
- పలువురికి తీవ్రగాయాలు



హైదరాబాద్,జనవరి14 (అక్షరం న్యూస్:


మహబూబాబాద్ జిల్లాలో భోగి పండుగ నాడు విషాదం చోటు చేసుకుంది. ఆదివారం జిల్లాలోని కంబాలపల్లి శివారు అటవీశాఖ అర్బన్ పార్కు సమీపంలో గూడూరు వైపు వెళ్తున్న ఆటోను మహబూబాబాద్‌కు వస్తున్న కారు ఎదురుగా ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న డ్రైవర్ ఇస్లావత్ శ్రీను(35)తో పాటు ఆయన తల్లి పాప(60), కుమారుడు రిత్విక్(4), కుమార్తె రిత్విక(2) అక్కడికక్కడే మృతి చెందాడు. మహబూబాబాద్ జిల్లాలో భోగి పండుగ నాడు విషాదం చోటు చేసుకుంది. ఆదివారం జిల్లాలోని కంబాలపల్లి శివారు అటవీశాఖ అర్బన్ పార్కు సమీపంలో గూడూరు వైపు వెళ్తున్న ఆటోను మహబూబాబాద్‌కు వస్తున్న కారు ఎదురుగా ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న డ్రైవర్ ఇస్లావత్ శ్రీను(35)తో పాటు ఆయన తల్లి పాప(60), కుమారుడు రిత్విక్(4), కుమార్తె రిత్విక(2) అక్కడికక్కడే మృతి చెందాడు. శ్రీను అత్త మాలోతు శాంతి, బావమరిది సర్దార్ తీవ్రంగా గాయపడ్డారు. వీరితో పాటు కారులో ప్రయాణిస్తున్న ఐదుగురికి స్వల్పంగా గాయాలయ్యాయి.

గూడూరు మండలం చిన్న ఎల్లాపురం ఆమూ తండాకు చెందిన ఆటో డ్రైవర్ ఇస్లావత్ శ్రీను భార్య కొవిడ్‌తో గతంలో మృతిచెందగా, సొంతంగా ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గుంజేడు ప్రాంతంలో యానిమల్ ట్రాకర్‌గా పనిచేస్తున్నాడు. కాగా, శ్రీనివాస్ తల్లి, ఇద్దరు పిల్లలు, అత్త, బావమరిదిని తీసుకొని ఈ నెల 13న సొంత ఆటోలో నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ సమీపాన ఉన్న బుడియాబాపు గుడికి తనతోపాటు తన కుమారుడి తలనీలాలు ఇవ్వడానికి వెళ్లాడు. ఆదివారం తిరుగు ప్రయాణంలో మహబూబాబాద్ జిల్లా 365 జాతీయ రహదారిపై కంబాలపల్లి అర్బన్ పార్కు వద్ద ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు.కాగా, కొత్తగూడ మండలం గుంజేడు ముసలమ్మగుడికి నలుగురు మిత్రులతో వెళ్లి తిరిగి వస్తున్న మహబూబాబాద్ మండలం మల్యాల పీహెచ్‌సీ డాక్టర్ బాదావత్ తిరుపతితో పాటు కురవి మండలానికి చెందిన గుగులోత్ ప్రవీణ్, మాలోత్ భరత్, మహేష్, వసంత్‌లు కూడా గాయపడ్డారు. కారు నడిపింది డాక్టర్ తిరుపతి అని పోలీసులు తెలిపారు. మృతదేహాలను మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించి మార్చురీలో భద్రపరిచారు. గాయపడిన వారిని ఏరియా ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం జాయిన్ చేశారు.

# కొత్త తరహాలో ది గోట్ లైఫ్

హైదరాబాద్,జనవరి14 (అక్షరం న్యూస్:

మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్న కొత్త సినిమా 'ది గోట్ లైఫ్' (ఆడు జీవితం). హాలీవుడ్ యాక్టర్ జిమ్మీ జీన్ లూయిస్, అమలాపాల్, కేఆర్ గోకుల్, అరబ్ ఫేమస్ యాక్టర్స్ తాలిబ్ అల్ బలూషి, రిక్ ఆబే ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. బెన్యామిన్ రాసిన గోట్ డేస్ నవల ఆధారంగా ఈ సినిమాను అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ ÷-లబెస్సీ రూపొందించారు. విజువల్ రొమాన్స్ బ్యానర్ 'ది గోట్ లైఫ్' (ఆడు జీవితం) సినిమాను మలయాళ చిత్ర పరిశ్రమలో ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ గా భారీ బ్జడెట్ తో నిర్మించింది. ఏప్రిల్ 10న 'ది గోట్ లైఫ్' (ఆడు జీవితం) సినిమా పాన్ ఇండియా స్థాయిలో మలయాళంతో పాటు హిందీ, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో రిలీజ్ కానుంది. ఇవాళ ఈ సినిమా నుంచి పృథ్వీరాజ్ సుకుమారన్ ఫస్ట్ లుక్ పోస్టర్ ను పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ రిలీజ్ చేశారు. తన స్నేహితుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కు, 'ది గోట్ లైఫ్' (ఆడు జీవితం) మూవీ టీమ్ కు ప్రభాస్ తన బెస్ట్ విషెస్ తెలిపారు. సందర్భంగా పృథ్వీరాజ్ సుకుమారన్ మాట్లాడుతూ నా ఫ్రెండ్ ప్రభాస్ చేతుల మీదుగా 'ది గోట్ లైఫ్' ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేసుకోవడం హ్యాపీగా ఉంది. ఈ ప్రాజెక్ట్ ఒప్పుకున్నప్పుడే ఈ సినిమా కోసం ఎంత కష్టపడాల్సి వస్తుంది అనేది నాకు తెలుసు. ఐదేళ్లు 'ది గోట్ లైఫ్' సినిమా కోసం కేటాయించాను. మానసికంగా, శారీరకంగా నజీబ్ క్యారెక్టర్ లా మారిపోయాను. ఎన్నో సవాళ్లు ఎదుర్కొని ఈ మూవీ కోసం రాజీ లేకుండా కష్టపడ్డాను. 'ది గోట్ లైఫ్' (ఆడు జీవితం) సినిమాకు పనిచేస్తున్నప్పుడు మేము ఎంతగా ఎంజాయ్ చేశామో, రేపు థియేటర్స్ లోనూ ప్రేక్షకులు కూడా అంతే హ్యాపీగా ఫీలవుతారు. అని చెప్పారు. 90వ దశకంలో జీవనోపాధి వెతుక్కుంటూ కేరళను వదిలి విదేశాలకు వలస వెళ్లిన నజీబ్ అనే యువకుడి జీవిత కథను వాస్తవ ఘటనల ఆధారంగా 'ది గోట్ లైఫ్' లో చూపించబోతున్నారు. ఇది పూర్తి స్థాయిలో ఎడారిలో రూపొందుతున్న తొలి భారతీయ సినిమా కావడం విశేషం.



# లక్ష్ చదలవాడ ధీర మూవీ

హైదరాబాద్,జనవరి14 (అక్షరం న్యూస్:

లక్ష్ చదలవాడ ప్రస్తుతం మంచి కమర్షియల్ సబ్జెక్ట్‌తో రాబోతున్నారు. 'వలయం', 'గ్యాంగ్‌స్టర్ గంగరాజు' వంటి సినిమాల తర్వాత లక్ష్ చేస్తున్న మరో చిత్రం 'ధీర'. శ్రీతిరుమల తిరుపతి వేంకటేశ్వర బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ సినిమా టీజర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. మాస్, యాక్షన్ హీరోగా లక్ష్ ఆకట్టుకోనున్నట్లు టీజర్ చూస్తే తెలుస్తోంది. షూటింగ్, సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఫిబ్రవరి 2న విడుదలకు సిద్ధంగా ఉన్న ఈ చిత్ర ప్రధాన తారాగణం: లక్ష్, నేహా పఠాన్, సోనియా బన్సాల్, మిర్చి కిరణ్ తదితరులు; సంగీతం: సాయి కార్తీక్; నిర్మాత: పద్మావతి చదలవాడ; రచన-దర్శకత్వం: విక్రాంత్ శ్రీనివాస్.

## కమల్ మరో సినిమాతో రెడీ



హైదరాబాద్,జనవరి14 (అక్షరం న్యూస్:

ఉలగనాయగన్ కమల్ హాసన్ మరో సినిమాకు సైన్ చేశారు. చాలా గ్యాప్ తర్వాత వచ్చిన 'విక్రమ్' సినిమా కమల్ హాసన్‌లో ఎనర్జీని నింపడంతో.. ఇక వరసగా సినిమాలు చేస్తానని ప్రకటించిన ఈ యూనివర్సల్ స్టార్.. చెప్పినట్లుగానే వరసగా సినిమాలు చేసేందుకు రెడీ అవుతున్నారు. ప్రస్తుతం దిగ్గజ దర్శకుడు మణిరత్నం డైరెక్షన్‌లో మోస్ట్ అవైటెడ్ గ్యాంగ్ స్టర్ యాక్షనర్ 'థగ్ లైఫ్' చేస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ జరుపుకుంటోంది. మరోవైపు కమల్ హాసన్ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ కు సంబధించిన ఓ క్రేజీ అప్డేట్ ఇచ్చారు. ప్రముఖ యాక్షన్ కొరియోగ్రాఫర్‌లు అన్బరివ్(అన్బుమణి, అరివుమణి) దర్శకత్వం వహిస్తున్నట్లుగా అధికారికంగా ప్రకటించారు. ఈ విషయాన్ని కమల్ హాసన్ తెలియజేస్తూ.. 'ఇద్దరు ప్రతిభావంతులు, వారి కొత్త అవతార్‌లో దర్శకులుగా చేరడం గర్వంగా ఉంది. మాస్టర్స్ అన్బరివ్ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్‌కి తిరిగి స్వాగతం' అని ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఆయన చేసిన ఈ ట్వీట్ వైరల్ అవుతోంది.కమల్ హాసన్, ఆర్ మహేంద్రన్ తమ రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే మేకర్స్ తెలియజేయనున్నారు.

## రాఖీ సావంత్ పిటిషన్ కొట్టివేత

హైదరాబాద్,జనవరి14 (అక్షరం న్యూస్:

రాఖీ సావంత్ చిక్కుల్లో పడింది. ఆమె దరఖాస్తు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటీషన్‌ను కోర్టు తిరస్కరించింది. ముంబైలోని దిందోషి కోర్టు ఆ పిటీషన్‌ను కొట్టిపారేసింది. జనవరి 8వ తేదీన జరిగిన విచారణలో అదనపు సెషన్స్ జడ్జి శ్రీకాంత్ వై భోంసలే ఆదేశాలు ఇచ్చారు. శుక్రవారమే ఆ ఆర్డర్‌కు చెందిన పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చాయి. తన ప్రైవేటు వీడియోలను రాఖీ సావంత్ లీక్ చేసినట్లు ఆమె మాజీ భర్త అనిల్ దురానీ కోర్టులో కేసు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఐటీ చట్టంలోని సెక్షన్ల ప్రకారం సావంత్‌పై అంబోలీ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

## కల్కి మూవీపై భారీ అంచనాలు




హైదరాబాద్,జనవరి14 (అక్షరం న్యూస్:

ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న సైన్స్ ఫిక్షన్ చిత్రం 'కల్కి 2898 ఏడీ' నిర్మాణ దశ నుంచే పాన్ ఇండియా స్థాయిలో ఆసక్తినిరేకెత్తిస్తున్నది. భారతీయ పౌరాణిక ఇతిహాసాల స్ఫూర్తితో ఫ్యూచరిస్టిక్ సైన్స్ ఫిక్షన్ కథాంశంతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్, దీపికాపడుకోన్ వంటి అగ్ర తారలు ఈ సినిమాలో భాగం కావడంతో దేశ వ్యాప్తంగా క్రేజ్ ఏర్పడింది. ఈ చిత్రాన్ని మే 9న విడుదల చేయబోతున్నట్లు నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ ప్రకటించింది. ఈ సందర్భంగా శకొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. నిర్మాత సి.అశ్వనీదత్ మాట్లాడుతూ 'మే నెల 9వ తేదీ మా సంస్థకు సెంటిమెంట్. మేము తెరకెక్కించిన 'జగదేకవీరుడు అతిలోక సుందరి' 'మహానటి' 'మహర్షి' చిత్రాలు అదే తేదీన విడుదలైన అపూర్వ ప్రేక్షకాదరణ సొంతం చేసుకున్నాయి. ఆ సెంటిమెంట్‌ను పునరావృతం చేస్తూ 'కల్కి' చిత్రాన్ని వేసవిలో విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నాం' అన్నారు. కొద్ది మాసాల క్రితం విడులద చేసిన ఈ చిత్ర టీజర్ గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన లభించింది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ జరుపుకుంటున్నది.

## విడుదలకు సిద్దంగా తంత్ర చిత్రం




హైదరాబాద్,జనవరి14 (అక్షరం న్యూస్:

అనన్య నాగళ్ల, ధనుష్ రఘుముద్రి, సలోని, టెంపర్ వంశీ, మీసాల లక్ష్మణ్ ముఖ్యపాత్రల్లో నటించిన సినిమా 'తంత్ర'. ఫస్ట్ కాపీ మూవీస్, బీ ద వే ఫిల్మ్స్, వైజాగ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్లపై చిత్రీకరించిన ఈ సినిమా నుంచి ఫస్ట్ సాంగ్‌ను కథానాయిక పాయల్ రాజ్‌పుత్, అనసూయ విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ.. 'గతంలో ఎన్నో అద్భుతమైన పాటలు పాడిన అనురాగ్ కులకర్ణి గారు ఈ సాంగ్ పాడటం చాలా ప్లస్ అయింది. టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. తంత్ర రహస్యమేమిటన్నది ఉత్కంఠను పంచుతుంది. కథలోని మలుపులు ఆకట్టుకుంటాయి. త్వరలో ట్రైలర్‌ను రిలీజ్ చేస్తాం' అన్నారు. ఈ సినిమాకు కెమెరా: సాయిరాం ఉదయ్, విజయ్ భాస్కర్ సద్దాల; సంగీతం: ఆర్ఆర్ ధృవన్; సాహిత్యం: అలరాజు; నిర్మాతలు: నరేశ్‌బాబు పి, రవిచైతన్య; రచన-దర్శకతం: శ్రీనివాస్ గోపిశెట్టి.

## అంగరంగ వైభవంగా సంక్రాంతి వేడుకలు

- హాజరైన ఎమ్మెల్యే విజయ రమణారావు



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), జనవరి 14, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ పట్టణంలోని గాంధీ నగర్ లో భోగి పండగ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి , సంక్రాంతి సంబరాలు హరిదాసుల కీర్తనలు గంగిరెద్దుల విన్యాసాలతో వీక్షకులను అలరించాయి. పట్టణంలోని గాంధీనగర్లో సంక్రాంతి పండగను వైభవంగా నిర్వహించడం ఆనవాయితీ గా వస్తుంది, పదో వార్డ్ కౌన్సిలర్ అనుమల అరుణ బాబురావు, ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను ప్రతి యేటా నిర్వహిస్తున్నారు. ఈ సంబరాలలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పాల్గొని భోగి మంటలను వెలిగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సిరులు తెచ్చే పండుగని,గాంధీ నగర్ ఆదర్శ యూత్, వార్డ్ కౌన్సిలర్ అరుణ బాబురావు ఆధ్వర్యంలో భోగి పండుగ సంబరాలను నిర్వహించుకోవడం అభినంద నీయమని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని రైతు కుటుంబాల్లో ఆనందంగా జరుకునే పండుగని, భోగ బాగ్యాలు తెచ్చే పండుగ భోగి పండుగని అన్నారు. పాత వస్తులు అగ్నికి ఆహుతిచేసి జీవితాలలో సుఖసంతోషాలు ఉండాలని భోగి మంటలు వేసుకుంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు , ప్రజా ప్రతినిధులు,నాయకులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం కష్టపడ్డ ఇనుగాల వెంకట్రాంరెడ్డికి ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలి

- నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్



**హనుమకొండ, పరకాల ,జనవరి 14, అక్షరం న్యూస్:** పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన, పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన కాంగ్రెస్ నాయకులు ఇనుగాల వెంకటరామిరెడ్డికి ఎమ్మెల్సి పదవి ఇవ్వాలని పరకాల నియోజకవర్గం నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014నుండి పరకాల నియోజకవర్గంలోని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుతూ 2018 ఎన్నికలలో పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ ఆశించినప్పటికి కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం ప్రకారం కొండ సురేఖ కు పరకాల టికెట్ కేటాయించిన కూడా అప్పటి నుండి ఇప్పటి వరకు పరకాల నియోజకవర్గ కార్యకర్తలను, పార్టీని బలోపేతం చేస్తూ గ్రామ కమిటీలు, మండల కమిటీలు వేసి పార్టీ కోసం కష్ట పడిన మొన్నటి ఎన్నికలలో కూడా టికెట్ ఆశించినప్పటికి అధిష్టానం రేవూరి ప్రకాష్ రెడ్డి కి టికెట్ కేటాయించారు. అయినప్పటికి పార్టీ గెలుపుకు అహర్నిశలు పని చేసి పార్టీ గెలుపుకు కృషి చేసిన ఇనగాలకు ఎంమ్మెల్సీ పదవి ఇవ్వాలని కోరారు.

## పెద్దపల్లి జిల్లా బిజెపి నూతన కార్యవర్గం



**పెద్దపల్లి టౌన్ జనవరి 14 అక్షరం న్యూస్:** భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షులు రావుల రాజేందర్ ఆదివారం ప్రకటించారు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా తంగెడ రాజేశ్వరరావును ప్రకటించారు మతంగి రేణుక సుల్వ లక్ష్మి నర్సయ్య మచ్చగిరి రాము ప్రధాన పోల్సాని సంపత్ రావు తాత రవి యాదవ్ మామిడి రాజేష్ కార్యదర్శులుగా తడుపునూరి కృష్ణమూర్తి జంగా చక్రధర్ రెడ్డి ఈర్ల శంకర్ పెద్దపల్లి పవన్ లను నియమించారు.

## ఆధ్యాత్మికశోభ సంతరించుకోవాలి



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి14/అక్షరం న్యూస్:** మండల పరిధిలో ఆధ్యాత్మికశోభ సంతరించుకోవాలి. ఈనెల 22న అయోధ్యలో రామమందిరం ప్రారంభం కానున్న సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మికశోభ సంతరించుకోవాలని వీరాంజనేయ ఆలయకమిటి సభ్యులు పేర్కొన్నారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని సంకాపురం గ్రామంలో ఆధివారం గ్రామ పెద్దలు, గ్రామస్తులు ఆలయ ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 22న అయోధ్యలో రామమందిరం ప్రారంభం కానుండడంతో గ్రామంలోని ప్రజలందరూ నిష్టతో ఇల్లువాకిలి శుభ్రం చేసుకొని పండగ వాతావరణం నెలకొల్పాలని సూచించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ప్రవచనాలు, భజనలు ఉంటాయని తెలిపారు. సమావేశంలో గ్రామస్తులు గోపాల్, సూర్యనారాయణ, శేఖర్, దేవరగోపాల్, లింగన్న, రామాంజనేయులు, గోపాల్,వెంకటేశ్,వెంకటశెట్టి,సత్యారెడ్డి,దాసు, రామలింగం, తిమ్మప్ప, గోపికృష్ణ,రఘు,ఈశ్వరన్నగౌడు,రాముడు తదితరులు పాల్గొన్నారు.

## మేళా తాళాలతో అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ....

**ఖమ్మం/ తల్లాడ జనవరి 14 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా తల్లాడ మండలం లోని ముద్వా గూడూరు గ్రామంలో గడప గడపకి అయోధ్య రాముడి అక్షింతలను మేళా తాలాలతో పంపిణీ చేశారు , గ్రామం లో 21 మంది ఉపవాసం ఉండి కలశారాధన చేసుకొని కాషాయ వర్ణ దుస్తులతో జెండాలతో రామ నామ సంకీర్తనలతో గడప గడపకి పంపిణీ చేసి జనవరి 22 న జరిగే అయోధ్య రామ ప్రతిష్ట ను గురించి వివరిస్తూ కరపత్రాలను పంచిపెట్టారు. ఈ కార్ర్యమానికి గ్రామంలో ఉన్న 350 మంది రామ భజనలు చేస్తూ ఊరేగింపులో పాల్గొనడం విశేషం.



# అయోధ్య శ్రీ రామ అక్షింతలు ఇంటింటికి పంపిణీ





**హనుమకొండ, పరకాల ,జనవరి 14, అక్షరం న్యూస్:** పరకాల మండలం అలియాబాద్ గ్రామంలో గ్రామ సర్పంచ్ శాతరాశి రమాదేవి, భజన భక్తుల ఆధ్వర్యంలో ఆదివారం అయోధ్య శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర (టస్ట్ ద్వారా వేద పండితులతో పూజింపబడిన రాము లోరి అక్షింతలను గ్రామంలో నగర సంకీర్తనలు నిర్వహించుకుంటూ స్థానిక దేవస్థానంలో కి తీసుకు వెళ్లి పూజలు

# ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పతంగుల ఉత్సవం






**హనుమకొండ , జనవరి 14, అక్షరం న్యూస్:** హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పతంగుల ఉత్సవం. ఆదివారం ఉత్సాహంగా సాగింది. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కైట్ ఫెస్టివల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కైట్ ఫెస్టివల్ ను ప్రారంభించి అక్కడికి వచ్చిన యువతీయువకులతో కలిసి పతంగులను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన్ని ప్రజలు ఆనందోత్సహాలతో జరుపుకోవాలన్నారు. ఈ సందర్భంగా తన చిన్ననాటి జ్ఞాపకాలను ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు. సంక్రాంతి పండగ సమయంలో బాల్యంలో తన మిత్రులతో కలిసి పండగను ఆనందోత్సాహాలతో జరుపుకొనేవారమని, పండగ సందర్భంగా పతంగులను ఎగురవేసేవారమని అన్నారు. గతంలో ఎంతో వేడుకగా , ఉత్సాహంగా పండగలను జరుపుకునేవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇవి శ్రీనివాస్, పర్యాటక శాఖ, మున్సిపల్ అధికారులు, కార్పొరేటర్లతో యువతీయువకులు పాల్గొన్నారు.

# మోడ్రన్ గ్రంథాలయంగా మారుస్తాం..



- సీఎం ఓఎస్డి వేముల శ్రీనివాస్



**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 14 (అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలోని ప్రజా గ్రంథాలయాన్ని మోడ్రన్ గ్రంథాలయంగా మారుస్తామని సీఎం ఓఎస్డి వేముల శ్రీనివాస్ అన్నారు. సీఎం ఓ ఎస్ డి గా నూతన బాధ్యతలు చేపట్టిన వేముల శ్రీనివాస్ మొదటిసారిగా తన స్వగ్రామమైన ముల్కనూర్ గ్రామానికి వచ్చి గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని యువతి, యువకులతో మాటామంతి నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముల్కనూర్ ప్రజా గ్రంథాలయం ఈ ప్రాంత యువతకు ఇంతగానో ఉపయోగపడుతుందన్నారు. గ్రంథాలయాన్ని మోడ్రన్ గ్రంథాలయంగా రూపొందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ ప్రాంత యువతి యువకులు కోరుకుంటే, ప్రపంచంలోని మరెన్నో పుస్తకాలు గ్రంథాలయంలో ఏర్పాటు చేస్తామన్నారు. ఈ మేరకు గ్రంథాలయ కమిటీ సభ్యులు వేముల శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు. ఇందులో గ్రామ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, డాక్టర్ ఎదులాపురం తిరుపతి, పల్ల ప్రమోద్ రెడ్డి, కోడూరి సుగుణాకర్, మూల శ్రీనివాస్, సుద్దాల సంపత్ తదితరులు ఉన్నారు.

# వైభవంగా పాడి పశువుల అందాల పోటీలు

**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/జనవరి 14 అక్షరం న్యూస్:** పట్టణము యందు14 జనవరి ఆదివారం రోజున జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ బాలుర పాఠశాల ప్రాంగణంలో శాంతి సేన రైతు సంఘం నర్సంపేట ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ రకాల పాడి పశువులు అందాల పోటీలకు పలు గ్రామాల నుండి రైతులు అధిక సంఖ్యలో పాల్గొనగా జోడిఏడ్లు,ఆవు, గేదె,గొర్రెపోతు,మేకపోతు, కుక్క, దూడ రకరకాల కోడిపుంజులు కుందేల్లు తాబేల్లు బాతులు 300 పైచిలుకు ఉచిత రసీదు పొంది అందమైన అలంకరణలో తీసుకురాగా ప్రాంగణం కిక్కిరిసిపోగా న్యాయ నిర్ణీతలు వారి వారి ప్రతిభను బట్టి ఉత్తమ విజేతలుగా నిర్ణయించినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏడి పశు సంవర్తక శాఖ నర్సంపేట బి నర్సింహారెడ్డి, స్థానిక ఎస్సై ఎస్. రవికుమార్ లు పాల్గొన్నారని శాంతి సేన రైతు సంఘం గౌరవ అధ్యక్షులు ఎర్ర జగన్మోహన్ రెడ్డి అధ్యక్షులు చిలువేరు కుమారస్వామి తెలియజేశారు. అందాల పోటీ విజేతలుగా, సాదుల ముత్తిలింగం, ఓరంకి వెంకటేశ్వర్లు జటంగి కుమారస్వామి జే.స్వామి వేల్పుల విక్రం జి అవినాష్, రమేష్, ఇంద్ర అభిలాష్, బి వెంకటరెడ్డి భాషా కృష్ణ సలాం దుగ్గొండి నెక్కొండ నల్లబెల్లి మండలాల నుండి రైతులు పాల్గొనగా అన్నదానం నిర్వహించిన దాతలు కీర్తిశేషులు పెద్ది రాజిరెడ్డి జ్ఞాపకార్థం పెద్ది సుదర్శన్ రెడ్డి మాజీ శాసనసభ్యులు, లింగాల విజయ్ కుమార్ తౌడు వెంకట్ నారాయణ విజయలక్ష్మి మరియు గెలుపొందిన విజేతలకు షీల్డ్ దాతలుగా నగదు రూపాయలు రైతులు ఉత్సాహంగా పాల్గొని పాడిపశువులకి ఉచితంగా మందుల పంపిణీ వరంగంటి ప్రభాకర్ చేయగా పశుసంవర్ధక శాఖ ఏడి నరసింహారెడ్డి మాట్లాడుతూ పశు సంపదయే దేశ సంపద దేశ అభివృద్ధికి పాడిపశువులే మూలం అని అన్నారు. అధ్యక్షులు చిలువేరు కుమారస్వామి మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా అధిక బరువుతో పరుగుపందెంలో పాల్గొంటూ పశువులూ అనగా ఇబ్బందులు గమనించి అందాల పోటీ నిర్వహించగా కొన్ని సంఘాల పేరుత శాంతి సేన రైతు సంఘం పూర్తి బాధ్యతతో స్వచ్ఛందంగా ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదినాన్ని జరుపుకోవడం సంతోషకరం వ్యక్తపరుస్తూ పాడి పశువుల క్షేమమే రైతు శ్రేయస్సు దేశాభివృద్ధి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్ర యాకోబు రెడ్డి,యుగంధర్ గంప రాజేశ్వర్, ఎర్ర జగన్మోహన్ రెడ్డి,అధ్యక్షులు చిలువేరు కుమారస్వామి కార్యదర్శి తౌటి వెంకటనారాయణ, ముఖ్య సలహాదారులు చిలువేరు వెంకటేశ్వర్లు రేపటి శ్రీనివాస్ రెడ్డి పుల్లూరు చిన్న రవి చింతల సాంబ రెడ్డి చిమ్మని స్వామి, మండల సారంగం భోయిని రాజేందర్, బోయిని లక్ష్మీనారాయణ, గిరబోయిన సురేష్ తౌడు శ్రీకాంత్ తవిటి ప్రభాకర్ పెండ్యాల రమేష్ రుద్రారం శివకుమార్ నారాదాసు వెంకటేష్ కల్వచర్ల రామాంజనేయులు,నామాల సత్యనారాయణ డాక్టర్ ఈగ సత్యనారాయణ మెండు అశోక్ చిలువేరు కొమ్మాలు బుర్ర మోహన్ రెడ్డి తోట అశోక్ గంగాడి రాజ మల్లారెడ్డి గంగాడి తిరుపతిరెడ్డి నిర్వహించగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేస్తూ అన్నదాన నిర్వహించడం జరిగింది.





## యస్, టి సాధనతోనే బోయల అభివృద్ధి సాధ్యం !

-వాల్మీకి యువజన క్యాలెండర్ ఆవిష్కరణలో



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి14/అక్షరం న్యూస్:**మండల పరిధిలో ఆదివారం అయిజ పట్టణంలో ని శ్రీశ్రీ వాల్మీకి దేవాలయం ఆవరణలో వాల్మీకి యువజన క్యాలెండర్ ను ఆవిష్కరించిన రాష్ట్ర వాల్మీకి నాయకులు మాజీ రాష్ట్ర కన్జ్యూమర్ చైర్మన్ గట్టు తిమ్మప్ప పాల్గొని అనంతరం వారు మాట్లాడుతూ మనం అందరం ఐక్యమత్యంతో ఉండాలి మనం మాటాయిస్తే మాట తప్పనోల్లం వాల్మీకి సోదరులు క్యాలెండర్ కార్యక్రమంలో వాల్మీకి సోదరులకు వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షుడు బాసు హనుమంతు,మాజీ జెడ్పిటిసి పులికల్ హనుమంతు,జిల్లా వాల్మీకి నాయకులు కోటేష్,టీచర్ రంగన్న, మాజీ సర్పంచ్ మేడికొండ వెంకటేష్,ఏక్లాస్ పురం ఆంజనేయులు,ఐజ పట్టణ వాల్మీకి నాయకులు యువజన నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు గుంతలను బాగుచేస్తున్న ఆటో కార్మికులు



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి14/అక్షరం న్యూస్:** మండల పరిధిలో అయిజ తూముకుంట గ్రామానికి వెళ్లే ఆర్/బి రోడ్ ను ఆటో కార్మికులు ఐక్యంగా కలిసి గుంతల రోడ్డును బాగు చేస్తున్నారు. అయిజమండలం తూముకుంట గ్రామలో నుండి పల్లెలకు వెళ్లే ఆర్/బి రోడ్డు రైతులు స్వార్థం కోసం రోడ్డును తొవ్వుకొని కాలువలనుండి పంట పొలాలకు పైపులైను వేయించుకొని ఆర్/బి రోడ్డును ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు రోడ్డును తొవ్వేయడం వలన గ్రామాలకు వెళుతున్న ప్రజలు వాహనదారులు ఇబ్బందులను చూసి కార్మికులు ఆటో తో నే జీవనం సాగిస్తున్న కార్మికులు ప్రజలు బాధలు చూసి ఆటోలు ఎక్కితే నడుము నొప్పులు వస్తాయని ఆటోలును ఎక్కడానికి ప్రజలు భయపడుతున్నారు. ఆటోని జీవితంగా ఎంచుకున్న కార్మికులు ఆటో నడవకుంటే బతుకు జీవన విధానం చాలా ఇబ్బందులకు గురవుతుందని కార్మికులు ఐక్యంగా కలిసి ఆధారమైన ఆటోని నడుపుకోవడానికి ప్రజలు గమ్యస్థానాలు చేర్చడానికి, గుంతలను బాగు చేస్తున్నారు. అటువైపు వెళుతున్న వాహనదారులందరికీ కార్మికులు,మస్తాన్,జమ్మన్న, శేషన్న చాకలి కిష్టన్న,వై మనోహర్,వెంకటేష్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆర్/బి అధికారులు ప్రభుత్వం వెంటనే రైతులు తొవ్విన రోడ్డును బాగు చేయాలని వాహనాదారులు గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## సంగెం కాలువకు అడ్డుకట్ట వేస్తుంటే అడ్డుకున్న బుధరావు పేట రైతులు



**వరంగల్ జిల్లా/ఖానాపురం మండలం/ జనవరి 14 అక్షరం న్యూస్:** మండలంలోని పాకాల సరస్సు పూర్తి ఆయకట్టుకు సాగునీరు విడుదల చేస్తున్నట్లు స్వయంగా ఎమ్మెల్యే ప్రకటించడంతో రైతులందరూ నార్లు పోసుకున్నాక సంగె%శీ% కాలువ రైతులకు ఎలాంటి సమాచారం లేకుండా కాలువకు జేసీబీ సహాయంతో దొంగచాటుగా కాలువకు అడ్డుకట్ట వేస్తున్నారని రైతులకు తెల్వడంతో పదుల సంఖ్యలో బుధరావు పేట రైతులు వెళ్లి పనులను అడ్డుకుని,వాళ్ళను ప్రశ్నించడంతో వచ్చిన వారు పనులను ఆపేసి పారిపోయారు. ఈ సందర్భంగా బుధరావుపేట రైతులు మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యేగా గెలిచి మొదటిసారిగా ఇచ్చిన మాటకే నమ్మకం లేదంటే పోనుపోను మా రైతుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. సమీక్ష సమావేశాలు నిర్వహించి తైబంది ప్రకటన విడుదల చేశాకనే మేము నార్లు పోసుకున్నామని అన్నారు.పైప్ లైన్ల ద్వారా గోదావరి నీళ్లు కూడ పాకాల సరస్సులోకి పోయించలేక దొంగచాటుగా అడ్డుకట్ట వేయించడాలు ఏంటని ప్రశ్నించారు.తైబంది ప్రకటిస్తే రైతులు డబ్బులు ఖర్చుపెట్టి నార్లు పోసుకున్నాక కాలువలకు అడ్డుకట్టలు వేసి రైతాంగాన్ని మోసగిస్తే నష్ట పరిహారం చెల్లించాలని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.

## ఇస్లాం ఒక సంపూర్ణ జీవన విధానం...



**ఖమ్మం/తల్లాడ జనవరి 14 (అక్షరంన్యూస్):** ఇస్లాం సంపూర్ణ జీవిత విధానమని ఈ మార్గంలో పయనిస్తే ఇహపర లోకాల్లో సాఫల్యం పొందగలుగుతామని జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మొహమ్మద్ అజారుద్దీన్ అన్నారు. జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా అధ్యక్షతన నేడు ఖాజీపుర షాదిఖాన గ్రౌండ్ జరిగిన ధార్మిక బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మనిషి ఎల్లప్పుడూ దైవ విధేయత కలిగి సమస్త చెడులకు దూరంగా ఉండి పవిత్ర జీవితం గడపాలన్నారు. మరొక అతిథిగా పాల్గొన్న రాష్ట్ర సలహా మండలి సభ్యులు సాధిక్ అహ్మద్ మాట్లాడుతూ ఖురాన్ దైవ గ్రంథం అని ఇది సమస్త మానవాళికి మార్గదర్శమని దీని అడుగుజాడల్లో నడుచుకుంటు స్వీయ సంస్కరణ చేసుకుంటూ మంచి వ్యక్తిత్వాన్ని అలవర్చుకొని పరిశుద్ధ జీవితాన్ని గడిపితే ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉంటాడన్నారు. సీనియర్ దాయి మహమ్మద్ రబ్బాని మాట్లాడుతూ సమాజానికి యువత పునాది లాంటివారు ప్రవక్త మహమ్మద్ (స అ స) మార్గంలో పైనిస్తూ ఆదర్శ జీవితాన్ని గడపాలి అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా మహిళా అధ్యక్షురాలుద అస్మా అంజుమ్ మధుర మండల ఇన్చార్జి అబ్దుల్ ముజీబ్ మధిర పట్టణ అధ్యక్షులు జమీర్ ఇస్లాంపేట అధ్యక్షురాలు ఖాసీమా షాహీన్ మధిర పట్టణ అధ్యక్షురాలు నాజియా సభ్యులు మహమ్మద్ ఖాన్, సోహెబ్, హమీద్ ,ఇర్ఫాన్ , హుస్సేన్ అధిక సంఖ్యలో స్త్రీ పురుషులు పాల్గొన్నారు.

# తాగి నడిపితే జైలుకే..!



**- ముమ్మరంగా వాహన తనిఖీలు చేసిన ఎస్ఐ పురుషోత్తం**

**ఖమ్మం/ తల్లాడ జూలూరుపాడు జనవరి 14 (అక్షరంన్యూస్ ):** మద్యం తాగి వాహనాలు నడపొద్దని పోలీసులు పదే పదే చెబుతున్నా కొందరు పెడచెవిన పెడుతున్నారు. తాగి వాహనాలతో రోడ్లపైకి వస్తున్నారు. మత్తులో విహరిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. ఇలాంటి వారి భరతం పట్టేందుకు జూలూరుపాడు పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు



ముమ్మరం చేశారు. కేసులు నమోదు చేస్తూ వాహనాలను స్వాధీనం చేసుకుంటున్నారు. ఆదివారం మార్కెట్ యాడ్ సమీప వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో భాగంగా పలు వాహనాలను నిలిపి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై పురుషోత్తం మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపోద్దని సూచించారు. ప్రజలు సురక్షిత ప్రయాణాన్ని ఆశ్రయించాలని అనవసరంగా మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే అనవసరంగా కోర్టులు, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సి వస్తుందని, వాహనాలు కూడా సీజ్ అవుతాయని పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో శిక్ష మరియు జరిమానా కూడా విధించాల్సి వస్తుందని హెచ్చరించారు. అంతేకాకుండా ట్రాఫిక్ నిబంధనాలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. మండలంలో విరివిగా ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు.

# నర్సంపేటలో మోకుదెబ్బ క్యాలెండరు ఆవిష్కరణ

**- రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్**

వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ జనవరి 14 అక్షరం న్యూస్/ పట్టణంలోని పాపన్న సెంటర్ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద ఆదివారం గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ నూతన సంహాత్సరం క్యాలెండరు ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిపెస్టోలో ప్రకటించిన హామీలు అమలు చేయాలన్నారు. కల్లు గీత కార్పొరేషన్ కు పాలక వర్గాన్ని నియమించి,500 కోట్ల బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గీత కార్మికులకు అడ్డంకిగా ఉన్న మెడికల్ బోర్డు ఎత్తి వేయాలని ఆయన పేర్కొన్నారు. గీత కార్మికులకు రైతు బందు మాదిరిగా గీత బందు ప్రకటించాలని రమేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ నాయకులు సొల్టీ సారయ్య గౌడ్, కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్, నాయకులు గోడిశాల సదానందం గౌడ్, గంప రాజేశ్వర్ గౌడ్, రామగోని సుధాకర్ గౌడ్, బూర వేణు గౌడ్, శీలం వీరన్న గౌడ్,మచ్చిక రాజు గౌడ్,మద్దెల సాంబయ్య గౌడ్, మచ్చిక నర్సయ్య గౌడ్, ఆరెల్లి శ్రీనివాస్ గౌడ్,పంజాల వెంకట్ గౌడ్, బోడిగే మల్లేశం గౌడ్, మాచర్ల దేవేందర్ గౌడ్, దొంతి సంతోష్ గౌడ్, జూలూరి హరి ప్రసాద్ గౌడ్, మర్ద గణేష్ గౌడ్, కందుల శ్రీనివాస్



గౌడ్, కల్లెపు వెంకట్ గౌడ్, నాంపల్లి వెంకట్ గౌడ్,జనగాం మల్లికార్జున, ముంజాల సంజీవ్ గౌడ్, సొల్టీ సాంబయ్య గౌడ్, పెరుమాండ్ల రాజు కుమార్ గౌడ్, ఎరుకొండ సదయ్య గౌడ్, పోగాకు రమేష్ గౌడ్, వద్లకొండ పవిత్రన్ గౌడ్, సతీష్ గౌడ్, సంతోష్ గౌడ్ సట్ల రాజేందర్ గౌడ్, గండి లింగయ్య గౌడ్, గండి సంతోష్ గౌడ్, గండి రాము గౌడ్,జూలూరి శివప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఠాగూర్ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

**ఖమ్మం/ వైరా జనవరి 14 (అక్షరంన్యూస్) వైరా :** ఠాగూర్ వారి క్రాంతి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ సిఈసి, హెచ్ఈసి గ్రూపులు చదివిన 2007-2009 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం స్థానిక ఠాగూర్ విద్యాసంస్థలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. 16 సంవత్సరాల తర్వాత పలు ప్రాంతాలలో వివిధ రకాల వృత్తులలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు కుటుంబ సమేతంగా కలుసుకుని ఆనాటి మధుర జ్ఞాపకాలను నేమరవేసుకుని ఆనందోత్సాహాల నడుమ పంచుకున్నారు. ఈ సందర్భంగా ఠాగూర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, ఆనాడు విద్యాబోధన చేసిన అధ్యాపకులు ఎస్.ఎం రఫీ, డాక్టర్ గుడిమెట్ల మోహనరావు, నాగనబోయిన లింగారావు, ఎస్.పి.బాబు, కనకరత్నం, కాజా కృష్ణమూర్తి తదితరులను ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సభలో కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, అనాటి అధ్యాపకులు మాట్లాడుతూ చాలా మంది నిరుపేద విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన ఉత్తమ విద్యను అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బంగారు బాటను ఠాగూర్ జూనియర్ కళాశాల వేస్తుందని అన్నారు. పలు వృత్తులలో వివిధ హెూదాలలో పని చేస్తున్న పూర్వ విద్యార్థులు సమాజం పట్ల బాధ్యతతో సమాజానికి, పేద వర్గాలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు, సమస్త ప్రాణికోటి పట్ల ప్రేమ, దయ, కరుణ కలిగి ఉండాలని, బుడుగు బలహీన వర్గాలకు చేయుతను అందించాలని సూచించారు.




తదుపరి సంక్రాంతి బోగీ సందర్భంగా పూర్వ విద్యార్థుల పిల్లలకు బోగీ పండ్లు పోశారు. ఈ కార్యక్రమంలో 2007-09 బ్యాచ్ సిఈసి, హెచ్ఈసి గ్రూపుల విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఠాగూర్‌లో ఘనంగా సంక్రాంతి సంబురాలు...





**ఖమ్మం/ వైరా జనవరి 14 (అక్షరంన్యూస్):** వైరా: ఠాగూర్ విద్యాసంస్థలైన క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల చైర్మన్ సంక్రాంతి సునీత,డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ సంక్రాంతి సునీత ముగ్గు వేసి ముత్యాల ముగ్గుల పోటీలు ప్రారంభించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులను ధరించి ప్రత్యేక వేషధారణతో మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా సంక్రాంతి సంబురాలు ఆటపాటలతో,అందమైన ముత్యాల ముగ్గులతో,హరిదాసు వేషధారణతో భోగిమంట లు వేసి భోగి మంటల చుట్టూ అధ్యాపకులు,విద్యార్థులు నృత్యాలు చేస్తూ అలరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా కార్యక్రమం నిర్వహించారు. అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ సంక్రాంతి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత,ప్రిన్సిపాల్ కృష్ణారావు, ఎన్ఎస్ఎస్ పి ఓ లింగారావు, మజీద్,నాగలక్ష్మి,హేమలత, చైతన్య, వేణు, రాము, నరేంద్ర అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# చైతన్యం రావాలి..సమాజాన్ని మార్చాలి ..

- శీలం పకీరమ్మ...
- పోరాటాలే కాదు.. సమాజ సేవలోను ముందుండాలి...

సత్యనారాయణ రెడ్డి



**ఖమ్మం /తల్లాడ జనవరి 14 (అక్షరంన్యూస్):** రోజు రోజుకు మారుతున్న టెక్నాలజీతో ముందుకు దూసుకెళ్తున్న నేటి సమాజంలో మహిళలపై మంచి ముసుగులో జరుగుతున్న అగాయిత్యాలను ముందుగానే పసిగట్టే విధంగా మహిళలను చైతన్యవంతులుగా మార్చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మహిళా సంఘ మండల కార్యదర్శి శీలం పకీరమ్మ,రైతు సంఘ జిల్లా కమిటీ సభ్యులు శీలం సత్యనారాయణ రెడ్డి అన్నారు. వివరాలలోకి వెళ్తే సంక్రాంతి పండుగ సందర్భంగా మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో కొలువై ఉన్న స్వయంభు శ్రీ వెంకటాచల దేవస్థాన ప్రాంగణ సమీపంలో రైతు,మహిళా సంఘాల ఆధ్వర్యంలోముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా సత్యనారాయణ రెడ్డి,పకీరమ్మ పాల్గొని మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు వ్యతిరేకంగా పోరాటాలే కాదు పండుగల సందర్భంగా ఆటల పోటీలు,ముగ్గుల పోటీలు, సదస్సులు నిర్వహించి మహిళలను, రైతులను చైతన్య పరిచే విధంగా ఐద్వా, రైతు సంఘ కార్యక్రమాలు ఉంటాయని వారు తెలియజేశారు.ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా తన్నీరు కృష్ణవేణి,ముదిగొండ సంధ్య వ్యవహరించారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతిని గెలుచుకున్న గుర్రాల నిఖితకు గ్రామ సర్పంచ్ ఐలూరి లక్ష్మీ చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం జరిగింది.ఈ కార్యక్రమంలో కట్టా దర్గయ్య, నిర్మల, దూల జనార్ధన్, ఐలూరి రామిరెడ్డి, పామర్తి సత్యం, తెనాలి కృష్ణమ్మ, కట్టా లక్ష్మి,ఐలూరి రామకృష్ణారెడ్డి, బొగ్గుల లింగారెడ్డి, గుర్రాల గోపాల కృష్ణారెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

# కుట్టు మిషన్ పంపిణీ చేసిన వైరా లయన్స్ ప్రతినిధులు..




**ఖమ్మం/ వైరా జనవరి 14 (అక్షరంన్యూస్):** దివ్యాంగురాలైన మహిళకు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి జీవనోపాధికి ఉపయోగపడే విధంగా లయన్స్ క్లబ్ వైరా ద్వారా తోడ్పాటు అందించటం చాలా శు భదాయకమని లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ క్లబ్, క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు బస్. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు క్లబ్ కోశాధికారి రిటైర్డ్ కోపరేటివ్ బ్యాంక్ మేనేజర్ చింతలపూడి వెంకటేశ్వరరావు పుట్టినరోజు, క్లబ్ సభ్యురాలు గద్దె నీరజ పుట్టినరోజు వేడుకలు క్లబ్ ఆధ్వర్యంలో చేస్తున్న సందర్భంగా వారు పాల్గొని మాట్లాడినారు ఈ కార్యక్రమంలో ఖమ్మం కు చెందిన మూగ, వినికిడి సమస్యతో బాధపడుతున్న దేవభక్తిని నాగసంధ్య కు జీవనోపాధి నిమిత్తం 24 వేల రూపాయలు విలువచేసే ప్రత్యేకమైన కుట్టు మిషన్ ను చింతలపూడి వెంకటేశ్వరరావు సహకారంతో అందిస్తూ వారు మాట్లాడినారు ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు, పిడిజి డాక్టర్ కాపామురళీకృష్ణ, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, జిఎంటి కోఆర్డినేటర్ యు. శ్యాంబాబు, రీజన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, కొమిరిశెట్టి శ్రీధర్ ,ఏపూరి రాజారావు, రాయపూడి వెంకటేష్, మిట్టపల్లి నాగేశ్వరరావు, నాళ్ళ నాగేశ్వరరావు, చెరుకూరి శ్రీనివాసరావు, కాటేపల్లి రామకృష్ణ కట్ల సురేష్, గద్దె నీరజ, పదిమల పుష్పలత, బండారు సరిత, రిషివర్ష ,గద్దె వినయ్, నవ్య, పైడిపల్లి శ్రావణి కేతినేని సరిత తోటకూర రఘు, భారతి, జెగీష కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా మూడు రోజుల తెలుగు పండగ...





**నేడే మకర సంక్రాంతి.. సంక్రాంతి పండగ విశిష్టత...**

**ఖమ్మం/ వైరా జనవరి 14 (అక్షరంన్యూస్):** పల్లె ప్రజల ఆనందోత్సవాలతో మూడు రోజులు పాటు జరుపుకునే తెలుగు పండగ సంక్రాంతి ఇది ధనుర్మాసంలో వస్తుంది అన్ని పండగలు తిథి ఆధారంగా జరుపుకుంటే సంక్రాంతి మాత్రం సూర్య గమనం ఆధారంగా జరుపుకుంటాం సంక్రాంతి నాడు సూర్యుడు దక్షిణాయనం పూర్తి చేసుకుని ఉత్తరాయణలోకి ప్రవేశించేటప్పుడు ఈ పండుగను జరుపుకుంటాం అనగా మకర రాశి ఒక ప్రవేశించడం జరుగుతుంది. సంక్రాంతి ఉత్సవాలను కొందరు నెలరోజులు పాడు జరుపుకుంటారు దక్షిణ భారతదేశంలోని తెలంగాణ ఆంధ్రప్రదేశ్ తమిళనాడు రాష్ట్రాలలో ఈ పండుగ జరుపుకుంటారు. ఈ పండుగ మూడు రోజులను భోగి మకర సంక్రాంతి కనుమ అని పేర్లతో పిలుస్తుంటారు. ఆ ఈరోజు గాలిపటాలు ఎగరవేయటం పందాలు కాయటం చేస్తారు. సంక్రాంతి రావడానికి నెలరోజులు ముందు నుంచి ముగ్గులు పెట్టడం గొబ్బెమ్మలతో అలంకరించడం చేస్తారు. కనుమ రోజు రథం ముగ్గులు వేస్తారు ఆ ముద్దు ఎవరు ఎంత పొడవుగా వేస్తారని పోటీలు పడి మరి వీధి చివరిదాకా ముగ్గులు వేస్తారుఆడవారు ముగ్గులు వేయటం ముగ్గులు పోటీలు జరుపుకోవటం చేస్తారు. చామంతి పువ్వు వంటి చెల్లెలినియ్యవే మొగిలిపువంటి మొగుణ్ణి ఇయ్యవే అని పాటలు పాడుతూ అమ్మాయిలు గొబ్బెమ్మల చుట్టూ తిరుగుతూ సందడి చేస్తారు పాడుకున్న పాట ప్రాచీన జానపదుల పాడుకున్న పాట నేటికీ ఆ పాట సాంప్రదాయంగానే సాగుతూనే వస్తుంది బంతిపూలు లేత నువ్వులతో సంక్రాంతి సాగి వచ్చింది. తెలుగు పల్లె నిద్ర లేచాయి వెలుగులో కనువిప్పు చేశాయిఅంటూ సంక్రాంతి గురించి ప్రముఖ కవి దాశరధి అద్భుతమైన గీతం ఆలపించారు. ఈ పండుగ రోజు దాన్యం వస్త్రాలు నువ్వులు దుంపలు అదృష్టం పొందుతారని వారు నమ్మకం మొదటిరోజు భోగి భోగి అనే పదం బుజ్ అనే సంస్కృతి పదం నుండి వచ్చింది. ఆరోజున తెల్లవారుజామున భోగి మంటలు వేస్తారు శీతాకాలంలో పేరుకున్న చెత్తను అగ్నిలో కాల్చి చేయటమే భోగి ఇలా చేయటం వల్ల దురదుష్టాలు తొలిగిపోతాయని నమ్మకం సంక్రాంతిలో నెల రోజుల నుండి చేసిన గొబ్బెమ్మలను పిడకలను చేసి భోగిమంటల్లో వేస్తారు రంగురంగుల ముగ్గులు వేయటం పాలు పొంగించడం చేస్తారు. సాయంత్రం బొమ్మలు కొలువులు పెడతారు చిన్నపిల్లలకు రేగుపండ్లు పూలను తలపై పోస్తారు ఇలా చేయడాన్ని భోగి పండ్లు పోయటం అని అంటారు. ఇది రైతులకు పంటలకు చేతికి వచ్చే సమయం కాబట్టి తమను భోగభాగ్యాలతో ఎప్పటికీ ఇలాగే ఉంచమని కోరుకుంటూ ధాన్యం పాలు కలిపి వండిన నైవేద్యం తో పూజిస్తారు రెండవ రోజు మకర సంక్రాంతి క్రాంతి అనే పదా నికి సంస్కృతంలో ముందుకు జరగటం అని అర్థం సూర్యుడు మకర రాశిలో కదలటం వలన మకర సంక్రాంతి అని పిలుస్తుంటారు అయ్యప్ప దీక్ష చేసేవారు 40 రోజుల తర్వాత కూడా ఈ రోజే దర్శించుకుంటారు. అయ్యప్పను మకర జ్యోతిని కూడా ఈ రోజే దర్శించుకుంటారు. మూడో రోజు కనుమ ఇది సంక్రాంతి చివరి రోజు నెల రోజు సంక్రాంతి ఉత్సవాలు ఈరోజుతో ముగుస్తాయి ఈరోజున పశువులను లక్ష్మీ స్వరూపులుగా భావించి అందంగా అలంకరించి పూజిస్తారు ఇలా చేయటం వల్ల ఇంట్లో సంపదలు వృద్ధి చెందుతాయని నమ్మకం ఎద్దుల పందాలు కోడిపందాలు కూడా ఈ రోజునే నిర్వహిస్తారు. సంక్రాంతిని సాగనింపడానికి ఈ రోజున రథం ముగ్గులు వేస్తారు. ఈరోజుతో సంక్రాంతి ముగుస్తుంది.

# తెలంగాణ మాజీ సిఎం కేసీఆర్ నాయకత్వంలో మన సంస్కృతి సంప్రదాయలకు పెద్దపీట





- రామగుండం ప్రజలంతా సిరి సంపదలతో ఆయురారోగ్యాలతో వర్దిలాలి.
- రామగుండం మాజీ ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్.





**గోదావరిఖని ప్రతినిధి పెద్దపల్లి జనవరి 14 అక్షరం న్యూస్:** తెలంగాణ మాజీ సిఎం కేసీఆర్ నాయకత్వంలో మన సంస్కృతి సంప్రదాయలకు పెద్దపీట వేసారని రామగుండం మాజీ ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు.సంక్రాంతి పండుగ సందర్భంగా గోదావరిఖని ప్రధాన చౌరస్తా లో రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ భోగి మంటలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి,సాంప్రదాయాలు కాపాడుకోవాలన్నారు.గత జ్ఞాపకాలను వదలడానికి పాత వస్తువులను భోగి మంటల్లో వేస్తారని చెప్పారు. రామగుండం ప్రజలంతా సిరి సంపదలతో ఆయురా రోగ్యాలతో వర్దిలాలన్నారు.రామగుండం ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వహించిన గంగిరెద్దుల విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ పాముకుంట్ల భాస్కర్ బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు బోడ్డు రవీందర్,అచ్చే వేణు,మేతుకు దేవరాజ్,తోకల రమేష్,చెలకలపల్లి శ్రీనివాస్,నూతి తిరుపతి,నీరటి శ్రీనివాస్,ఇరుగురాళ్ల శ్రావన్,ఓదేలు స్వప్న,రమ్య యాదవ్,సందిప్ తదతరులు పాల్గొన్నారు.

## భోగి వేడుకల్లో పాల్గొన్న మున్సిపాలిటీ వైస్ చైర్మన్ సీతారాములు..



**ఖమ్మం/వైరా జనవరి 14 (అక్షరం న్యూస్):** సంక్రాంతి పర్వదినాల్లో భాగంగా భోగి వేడుకలను ఆదివారం వైరా మున్సిపాలిటీ పరిధిలో గల 13వ వార్డు ఎంపీ డిఓ కార్యాలయం సమీపంలో ముళ్ళపాటి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరిని పేరుపేరునా పలకరించి అందరికీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంక్రాంతి అందరి జీవితాల్లో ఆనందాన్ని సుఖశాంతుల్ని ఆర్థిక పురోగతి కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముళ్ళపాటి యూత్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లి మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జనవరి14:** మండలప్రజలందరికి సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక జెడ్పిటిసి, జెడ్పిటిసిల పోరం జిల్లా అధ్యక్షుడు బొల్లం మణికంఠ( అజయ్) శుభాకాంక్షలు తెలిపారు, తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి అంటే పాడి పంటలతో రైతన్న సంతోషంగా ఉండే సమయమని అన్నారు. ఈ సంక్రాంతి ప్రతిఒక్కరి జీవితాల్లో నూతన కాంతి తీసుకురావాలని కోరుకుంటున్నాని తెలిపారు. సంక్రాంతి, కనుమ పండుగలను సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా కుటుంబ సమేతంగా సంబురంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలుపుతూ ప్రతి ఒక్కరికి సంక్రాంతి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సంవత్సరం మండల ప్రజలందరికి శుభం కలగాలని మనసారా కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

## వీరశైవ సమాజం క్యాలెండర్ ను ఆవిష్కరించిన తెలంగాణ బీసీ కమిషన్ సభ్యులు శుభ ప్రద్ పటేల్



**వికారాబాద్, జనవరి 14, అక్షరం :** వీరశైవ సమాజం, వికారాబాద్ వారి ఆధ్వర్యంలో ప్రచురించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఈరోజు తెలంగాణ బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ ఆవిష్కరించారు. ప్రతి ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎన్నేపల్లిలో జగజ్యోతి బసవేశ్వర విద్యాసంస్థ ప్రాంగణంలో జరిగే రుద్ర పారాయణం, బసవారాధన కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా పాల్గొని వీరశైవ సభ్యులతో కలిసి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో వీరశైవ సమాజం అధ్యక్షులు విజయ అప్ప , వీరేశం , బీచప్ప , విద్యాసాగర్ , భద్రప్ప , కే టీ సంగప్ప , వీరన్న , దయానంద్ స్వామి , సమాజ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురంలో శ్రీరామ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా భోగి పండుగ వేడుకలు...



**ఖమ్మం /తల్లాడ జనవరి 14 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని నారాయణపురం గ్రామంలో సంక్రాంతి పర్వదినంలో భాగంగా తొలిరోజు భోగి పండుగను శ్రీరామ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం తెల్లవారుజామున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కమిటీ సభ్యులు తెల్లారిజామునే భోగి మంటలు వేసి ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకొని సంతోషంగా గడిపారు. ప్రతి ఏటా సంక్రాంతి పండుగను యూత్ కమిటీ ఎంతో వైభవంగా నిర్వహించేవారు. ఈ ఏడాది కూడా వేడుకలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, బ్రహ్మారెడ్డి దంపతులు మాట్లాడుతూ ఈ భోగి పండుగ ప్రజలందరి ఇళ్లల్లో భోగభాగ్యాలను నింపాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వీరన్న ఆలయానికి కోడె వితరణ

**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 14 (అక్షరం న్యూస్):** శాసనసభ ఎన్నికల్లో మంత్రి పొన్నం ప్రభాకర్ గెలవాలని కొత్తకొండ వీరన్నకు అక్కన్నపేట మండలం కేశవాపూర్ గ్రామానికి చెందిన ముత్తినేని రాజేశ్వరరావు మొక్కుకున్నారు. పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ శాసనసభ్యులు గా గెలవడమే కాక మంత్రిగా బాధ్యతలు స్వీకరించడంతో సంతోషంగా కొత్తకొండ వీరభద్ర స్వామికి మొక్కులో భాగంగా ఆదివారం భోగి పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి వీరన్న ను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరన్న ఆలయానికి కోడె ను వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఈవో పి. కిషన్ రావు, దేవస్థానం మాజీ చైర్మన్లు పిడిశెట్టి కనకయ్య ,కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, చాడ సత్యనారాయణ రెడ్డి, గుర్రాల మహేందర్రెడ్డి ,ఒద్దుల సంపత్ కుమార్ తదితరులు ఉన్నారు.



## మంత్రి పొంగులేటి సంక్రాంతి శుభాకాంక్షలు..



**ఖమ్మం/తల్లాడ జనవరి 14 (అక్షరంన్యూస్) ఖమ్మం :** తెలుగింట పెద్ద పండుగ సంక్రాంతి పర్వదినాన్ని అంతా సంబురంగా జరుపుకోవాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆకాంక్షించారు. కుటుంబ సమేతంగా విదేశీ పర్యటనలో ఉన్న ఆయన ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటనలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు మకర సంక్రాంతి శు భాకాంక్షలను తెలిపారు. ఆరుగాలం శ్రమించే రైతన్నల పంటలు ఇంటికొచ్చే సందర్భంలో వచ్చే ఈ పండుగ ఎంతో గొప్పదని పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో కర్షకులందరికీ లబ్ధి చేకూరుస్తామని, వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. కౌలు రైతులు సహా కూలీలు, అన్నిరకాల కార్మిక, శ్రామికులకు అండగా నిలుస్తామని పేర్కొన్నారు. వాకిళ్లలో ఆడపడుచులు తీర్చిదిద్దిన తీరొక్క రంగవల్లులు, పేర్చిన గొబ్బెమ్మలు, కలసిమెలిసి చేసుకునే పిండివంటలు, డూడూ బసవన్నల ఆటలు.. అత్తారింటికి వచ్చిన కొత్త అల్లుళ్లతో అంతా సందడి నెలకొనే ఈ సంప్రదాయం ఎంతో మధురానుభూతిని మిగులుస్తుందని పొంగులేటి తెలిపారు.

## పీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్లు అందజేత..



**ఖమ్మం/తల్లాడ జనవరి 14 (అక్షరంన్యూస్)** ఖమ్మం రూరల్: పొంగులేటి స్వరాజ్యం, రాఘవ రెడ్డి (పీ ఎస్ ఆర్ ) చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పలువురు యువ క్రీడాకారులకు మంత్రి పొంగులేటి కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి క్రికెట్ కిట్లను అందజేశారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఖమ్మం రూరల్ మండలం సాయి గణేష్ నగర్ లోని పాలేరు నియోజక వర్గ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ మేరకు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉభయ జిల్లాల సమగ్రాభివృద్ధికి విశేష కృషి చేయబోతున్నారని తెలిపారు. యువత దేశానికి వెన్నుముక అని, అందుకే క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ఈ కిట్లను పీ ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందజేసినట్లు తెలిపారు.

## సింగరేణి కార్మికులకు సొంతింటి కలను నెరవేర్చండి. మౌలిక సదుపాయాలు కల్పించాలి

- సిఎన్ఎండికి జి ఎల్ బి కే ఎస్ వినతిపత్రం



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 14/అక్షరం న్యూస్:** నూతనంగా సింగరేణి మేనేజింగ్ డైరెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎన్ బలరాం నాయక్ రామగుండంరీజినల్ పర్యటనలో భాగంగా సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన అదే విధంగా మౌలికమైన సమస్యల పైన వారికి గోదావరి లోయ బొగ్గు గాని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కే విశ్వనాథ్,శ్రామిక శక్తి గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రాయ మల్లు లు వినతి పత్రం అందించారు. సింగరేణి కార్మికుల చిరకాల కోరిక సొంత ఇంటి పథకం కింద 300 గజాల ఇంటి స్థలం తో పాటు 20 లక్షల రూపాయల వడ్డీ లేని రుణం ఇవ్వాలని,సింగరేణిలో నూతన గనులు తవ్వాలని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని,సింగరేణిలో ఎలాంటి అవినీతికి తావివ్వకుండా మెడికల్ బోర్డును తమ తమ డివిజన్లలో సింగరేణి ఏరియా హాస్పిటల్ లలో ఏర్పాటు చేయాలని కోరారు.సింగరేణి కార్మికులకు ఇన్కంటాక్స్ కోలిండియా మాదిరిగానే రాయితీ ఇవ్వాలని ఇన్కమ్ టాక్స్ రద్దు చేయాలని కోరారు. సింగరేణిలో పదవి విరమణ పొందిన కార్మికులకు రావలసిన బకాయిలను వెంటనే ఇవ్వాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిఎల్ బికేఎస్ ఆర్ జి వన్ కార్యదర్శి ఎస్ ప్రసాద్,కే.సంపత్,ఎస్ జి ఎల్ బి కే ఎస్ అధ్యక్షులు జి రాములు,టి.రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## న్యూ లక్ష్మీపురం గ్రామంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు....

- వేడుకలకు ముఖ్య అతిధులుగా పొంగులేటి శ్రీనన్న క్యాంప్ కార్యాలయం ఇంఛార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, జిల్లా నాయకులు డా.కోట రాంబాబు, మద్దినేని స్వర్ణకుమారి, దేవరపల్లి అనంత రెడ్డి.....



**ఖమ్మం /తల్లాడ జనవరి 14 (అక్షరంన్యూస్):** ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం గ్రామంలో గ్రామ యూత్ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పొంగులేటి శ్రీనన్న క్యాంప్ కార్యాలయం ఇంఛార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు, మద్దినేని స్వర్ణ కుమారి, దేవరపల్లి అనంత రెడ్డి హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా మహిళకు ముగ్గులు పోటీలు నిర్వహించగా ఆ పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేశారు. అదేవిధంగా పాల్గొన్న మహిళలకు మరియు గ్రామస్థులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విచ్చేసిన ముఖ్య అతిథులను యువత ఘనంగా సన్మానించారు..
ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మరియు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు , గ్రామ యువత మరియు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకొండలో కోలాహలం..





- వీరభద్రుడి సన్నిధిలో భోగి వేడుకలు
- స్వామివారికి బోనం సమర్పణ
- దర్శనానికి బారులు తీరిన భక్తులు
- ఆకట్టుకున్న శివసత్తుల నృత్యాలు

### నేడు సంక్రాంతి, బండ్లు తిరుగుట

**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 14 (అక్షరం న్యూస్):** మండలంలోని కొత్తకొండ వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా భోగి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉదయం సూర్య యంత్ర స్థాపన కార్యక్రమం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా కుమ్మరులచే బోనాలు వండి నైవేద్యాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వీరశైవులు ఖడ్గాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. శివసత్తులు వీరభద్ర నామస్మరణలతో నృత్యాలు చేశారు. కోనేరులో స్నానం ఆచరించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు కోడెను కట్టి, గండ దీపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో ఎంపీడీవో భాస్కర్, ఈవో కిషన్ రావు, అర్చకులు రాంబాబు, వీరభద్రయ్య, వినయ్ శర్మ ఉన్నారు. స్వామివారిని దర్శించుకోవడానికి వివిధ జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి మొక్కులు సమకూర్చుకున్నారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కాజీపేట ఏసీపీ డేవిడ్ రాజు, ఎల్కతుర్తి సీఐ ప్రవీణ్ కుమార్, ముల్కనూర్, వంగర ఎస్సైలు సాయిబాబు, వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించారు. డ్రోన్ కెమెరాతో ఆలయ పరిసర ప్రాంతాలను వీక్షించారు.

**నేడు సంక్రాంతి.. రథయాత్ర**

సోమవారం మకర సంక్రాంతి సందర్భంగా ఆలయం చుట్టూ బండ్లు తిరిగే కార్యక్రమం అత్యంత వైభవంగా జరగనుంది. జాతరలో రథయాత్ర ను చూసేందుకు వివిధ జిల్లాల నుంచి భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. కొత్తపల్లి ఎడ్లబండ్ల రథాలు ఈ జాతరలో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి.

**జాతరలో పీవీ వంశీయుల రథం**

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని వీరభద్ర స్వామి సన్నిధిలో ప్రతి ఏటా పీవీ వంశీయుల రథోత్సవం ఏర్పాటు చేస్తారు. అందులో భాగంగానే పీవీ ఇంటి నుంచి వీరభద్ర రథోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహిస్తున్నట్లు పీవీ సోదరుని కుమారుడు మదన్మోహన్ తెలిపారు. గత కొన్ని సంవత్సరాల కాలం పాటు వారి ఇంటి నుంచి రథోత్సవం కొనసాగుతుందని తెలిపారు.





## దయాకర్ రెడ్డికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మల్లి బాబు యాదవ్..

**ఖమ్మం/ తల్లాడ జనవరి 14 (అక్షరంన్యూస్):** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇన్ చార్జి తుంబూరి దయాకర్ రెడ్డిని పొంగులేటి ప్రధాన అనుచరుడు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ క్యాంప్ ఆఫీస్ లో కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.
గత ప్రభుత్వపు నిరంకుశత్వ చీకటి పాలన నుండి నిజమైనప్రజల పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన కార్యక్రమం ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని
ప్రతి గ్రామము సుఖశాంతులతో పాడిపంటలతో పచ్చని పైరులతో కళకళలాడుతూ ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్, ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య ను కలిసి పుష్పగుచ్ఛం అందించి సంక్రాంతి శు భాకాంక్షలు తెలిపారు. పల్లెప్రజల జీవన సంస్కృతికి అద్దం పట్టే, ముఖ్యంగా రైతులకు మహిళా సోదరీమణులకు అత్యంత ఇష్టమైన పండుగ సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాలు ప్రశాంత జీవనం గడపాలని, గత ప్రభుత్వం హయాంలో నాయకులు పైరవీకారులు దళారులు
మాత్రమే అభివృద్ధి చెందారని కాంగ్రెస్ ప్రభుత్వంహయాంలో రాబోయే రోజులలో తెలంగాణలోని ప్రతి కుటుంబం ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందుతుందని,
అవినీతి అక్రమాలకు ఆస్కారం లేని విధంగా పాలన ఉంటుందని మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకపోతుల మహేష్ మేకల మల్లికార్జునరావు, సర్పంచ్ పరికపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# సంక్రాంతి వైభవంగా జరుపుకోవాలి





- డాక్టర్ కాప మురళి కృష్ణ ...
- వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గులు పోటీలు..
- ప్రథమ ద్వితీయ తృతీయ కాన్సిలేషన్ ప్రోత్సాహక బహుమతులు అందజేత..

**ఖమ్మం/ వైరా జనవరి 14 (అక్షరంన్యూస్):** లయన్స్ క్లబ్ అఫ్ వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉండ్రు వరలక్ష్మి అధ్వర్యంలో సంక్రాతి పండుగ సందర్భం గా మహిళలకు ముగ్గులు పోటీలు రంగ రంగ వైభవంగా నిర్వహించారు మహిళలు అధికసంఖ్య లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు బహుమతులు అందించారు. మొదటి బహుమతి గా రైస్ కుక్కర్ ను రమా రెండవ బహుమతి మిక్సీ ని అనిత మూడవ బహుమతి నాంస్టిక్ పాన్ సెట్ ను నందిని కి అందించారు. కన్సోలేషన్ బహుమతులు ముగ్గులు వేసిన ప్రతి ఒక్కరికి బహుమతులు అందించారు. ఈ సందర్భం గా పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ మకర సంక్రాతి పండుగ విశిష్టత గురుంచి వివరించారు. ఇలాంటి ముగ్గుల పోటీలు నిర్వహించడం వలన మహిళలు సంక్రాంతి సంబరాన్ని అంబరాన్ని తలపించేలాగా ముగ్గులు వేశారు అని తెలిపారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా లయన్స్ క్లబ్ సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ ముగ్గులు పోటీలు నిర్వహిస్తుందని అన్నారు.
ఈ సంక్రాంతి తెలుగు రాష్ట్రాల్లో మరియు తమిళనాడు వైభవంగా జరుపుకుంటారని అన్నారు. సంక్రాంతి పండుగ అనగానే రంగులు పతంగులు ముగ్గులు గంగిరెద్దులు గొబ్బెములు హరిదాసులతో తెలంగాణ సైతం సాంప్రదాయ సంక్రాంతిని అంగరంగ వైభవంగా ప్రజలందరూ జరుపుకోవాలని అత్యధికంగా మహిళలు ముగ్గులకు ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు. ఐదో వార్డు కౌన్సిలర్ రీజియన్ మహిళ కోఆర్డినేటర్ మాదినేనిసునీత మాట్లాడుతూ సంప ద కు అది దేవత లక్ష్మి మీ దేవి అని తెలవారిజామున ప్రతి వీధిలోకి వస్తుందిని ఏ ఇంటి ముందు అయితే శుభ్రంగాతుడిచి కళ్లాపు చల్లి ముగ్గు వేసి ఉంటుందో ఆ ఇంట్లోకి ప్రవేశిస్తుందని అంటారని అన్నారు.ఆయురారోగ్యాలతోటి ధనధాన్యాలతోటి సుఖశాంతులతోటి నింపుతుందని విశ్వసిస్తారని అన్నారు అందుకే తెల్లవారుజామున ముగ్గు వేసి లక్ష్మీదేవి ఇంట్లోకి ఆహ్వానిస్తారని అంటారని తెలిపారు. ముగ్గు పిండి తో ముగ్గు వేసిన ఇంట్లోకి క్రిమి కిటకాలు రావని అంతరించిపోతున్న సంస్కృతి సాంప్రదాయాలను నేటి మహిళ లు యువత ముందుకు తీసుకెళ్లాలని అన్నారు క్లబ్అధ్యక్షురాలు ఉండ్రు వర లక్ష్మి మాట్లాడతు ముగ్గులు వేసిన ప్రతి మహిళకు అభినందనలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ లగడపాటి లక్ష్మీరాజ్యం, లక్ష్మి భాయ్, డాక్టర్ కోటయ్య, జిఎం టి కోఆర్డినేటర్ ఉండ్రు శ్యామ్ బాబు, ఆర్సి లగడపాటి ప్రభాకరరావు, రామకృష్ణ, జాలా మహాలక్ష్మి, గద్దె నీరజ, పదిమాల పుష్పలత, వై శ్రీదేవి, గోపి, ఏపూరి రాజారావు, చక్రవర్తి పాల్గొన్నారు.

